సంపుటం 11 సంచిక 82

Regd No 45 Est 1942

గోలకొండపత్రిక

3-- 4--1958 హైద్రాబాదు గురువారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100327

రష్యా నిర్ణయం గొప్పనిర్ణయం: రాజాజీ

మద్రాసు, ఏప్రిల్ 2 అణ్వస్త్ర ప్రయోగాల్ని నిలిపివేయడానికి స్వయంగా నిర్ణయం తీసుకొన్న రష్యా రాజకీయ వేత్తృత్వాన్ని నేడు శ్రీమాన్ రాజాజీ అభినందిస్తూ యితర అగ్రరాజ్యాలకు యీ పద్ధతి మార్గదర్శకం కావాలని ఆశించారు

అసలు శ్రీమాన్ రాజాజీ మొట్టమొదట యీ అణ్వస్త్ర నిషేధాన్నే ప్రతిపాదించి ఉన్నారు చివరకు నావాంఛను నేను ఈవిధంగా ఫలిస్తుంటే చూసి సంతోషించడానికే బ్రతికి ఉన్నాను కాబోలు నని రాజాజీ పేర్కొన్నారు.

రష్యాప్రభుత్వ నిర్ణయం చాలగొప్ప నిర్ణయమని రాజాజీ ప్రస్తుతించారు.

ప్రతిసమస్యకూ అఖిలపక్ష పరిష్కారం: వినోబా

పూనా, ఏప్రిల్ 2

దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రతి సమస్య కూడా అఖిలపక్ష ప్రాతిపదికమీద పరిష్కరించడానికి పూనుకోవల్సి ఉంటుందని ఆచార్య వినోబా భావే పేర్కొన్నారు ఇలా అయితేనే సమస్యలు పరిష్కారమై తగినంత మృదుల పద్ధతిని ప్రజాస్వామ్యం ప్రగమిస్తుందని ఆయన భావించారు

రాజకీయాలకు అతీతంగా ఉండి ఎక్కువగా ప్రజలపై ప్రభావాన్ని వేయగల సర్వోదయోద్యమంవంటి మూడో శక్తికూడా దేశానికి అవసరమని వినోబా భావించారు ఆంధ్ర-మద్రాసు సరిహద్దు సమస్యపై పటాస్కర్ నివేదికలోగల సూచనలు అరిగినపద్ధతినే మైసూరు-మహారాష్ట్రాల సరిహద్దులుకూడా సూచింపబడాలనీ ఇది ఎంత త్వరగా అరిగితే అంతమంచిదనీ వినోబాభావే భావించారు.

హైద్రాబాదునుండి విశాఖపట్టణానికిజూన్‌నుండి విమానసర్వీసు

గ్రాహం ఏమి నివేదించినాసరే కాశ్మీర్ లీనీకరణ భగ్నంకాదు

ప్రధాని బక్షీ గులాంమహ్మద్ ఉద్ఘాటన

శ్రీనగర్, ఏప్రిల్ 2

"కాశ్మీర్ ప్రజలు పూర్తిగా అంతిమ నిర్ణయం గైకొని భారతదేశంలో లీనమైనారు, ఇప్పుడు భద్రతా సంఘానికి డా॥ గ్రాహం నివేదిక ఎలా ఏ సూచనలతో సమర్పింపబడినా యీ లీనీకరణను భగ్నపరుపజాలదు ఈ లీనీకరణను ప్రపంచంలోని ఏ శక్తిగాని ఛాలెంజి చేయజాలదు" అని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ గత రాత్రి విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు.

డా॥ గ్రాహం ఏ విధంగా నివేదికను అందజేయడానికై నాస్వతంత్రుడే అతడేమి సూచించినా ఆహ్వానించవచ్చు గాక, కాని మా కాశ్మీర్ ప్రజలకు సంబంధించినంతవరకు యీ లీనీకరణను సవాలుచేసే వారుండరు అని ఆయన పేర్కొన్నాడు

జమ్మూ కాశ్మీర్ సర్వీసుల్ని ఇండియా సర్వీసులలో కలిపివేయడం, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరళ్ళ అధికార పరిధిని విస్తరింపజేయడం ముప్పుగు అంశాలపై ఐక్యరాజ్య సమితిలోని పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి కావించిన ఆక్షేపణ పూర్తిగా నిరాధారమైనదనీ అర్థంలేనిదనీ బక్షీ అన్నాడు

ప్రజా స్వామ్య పద్ధతుల ప్రకారం కాశ్మీర్ ప్రజలు వెలిబుచ్చిన వాంఛకు అనుకూలంగానే యీ చర్యలు తీసుకోబడ్డాయని ఆతడన్నాడు

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులకు (ఐ ఎ ఎస్)గాను 16గురు కాశ్మీర్ అధికారులు ఎన్నికయ్యారనీ త్వరలో ప్రొమోషన్‌పై మరో ఆర్గురు అధికారులు తీసుకోబడనున్నారనీ కూడా బక్షీ చెప్పాడు

లోన్నలో యీ మధ్య జరిగిన ముస్లిం శాసన సభ్యుల సమావేశాన్ని గురించిన పాకిస్థాన్ ప్రచారాన్ని ప్రస్తావిస్తూ బక్షీ గులాం మహ్మద్ ఆ ప్రచారం నిరాధారమైనదనీ భారతీయ ముస్లిముల సమైక్యతను యీ ప్రచారం భగ్నంచేయజాలదనీ లేదా బలహీనపరుపజాలదనీ ఈ మారు ముస్లిం శాసన సభ్యుల సమావేశం కాశ్మీర్‌లో జరుగుతుందనీ బక్షీ గులాం మహ్మద్ పేర్కొన్నారు

(యు పి ఐ)

బుడాపెస్టుకు కృశ్చేవ్ ఆగమనం

బుడాపెస్ట్, ఏప్రిల్ 2

సోవియట్ ప్రధాని నికితాకృశ్చేవ్ ప్రధాని హోదాలో మొట్టమొదటి విదేశ పర్యటనపై నేడు విమానంలో బుడాపెస్టు వచ్చాడు. ఆతని వెంట విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో కూడా ఉన్నాడు ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం సోవియట్ దళాలచే హంగరీ విముక్తికి చెందిన 13 వ వార్షికోత్సవాల్ని చూసేందుకు ఒక ప్రతినిధివర్గం కూడా వచ్చింది

వీరికి హంగెరీ ప్రధాని జానోస్ కాదర్ తదితర అశేష ప్రజానీకము ఘనస్వాగత మిచ్చారు.

జ్వాలాముఖివద్ద చమురు గనుల అన్వేషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

జ్వాలాముఖివద్ద చమురు గనుల అన్వేషణ కార్యకలాపంలో ఎదుర్కొవలసివచ్చిన సమస్యలు ప్రపంచంలో అన్ని దేశాలలోనూ చమురు గనులను అన్వేషించేటప్పుడు ఎదుర్కొవలసి వస్తూనే ఉన్నదనీ, ఆ సమస్యలు కొత్తవికావనీ, భారత ప్రభుత్వ భూగర్భ పరిశోధక శాఖకు చెందిన చమురూ, సహజ వాయు సంస్థ డైరెక్టరు శ్రీ రామచంద్రరావు యిక్కడ వెల్లడించారు ఆయన యీ మధ్యనే ఇరాన్‌లో చమురు గనులను సందర్శించి, అక్కడి కార్యకలాపాలను పరిశీలించి వచ్చారు

ఇరానియన్ చమురు పరిశ్రమ స్వర్ణోత్సవాలలో పాల్గొనేందుకుగాను ఆ ప్రభుత్వపు ఆహ్వానంపై శ్రీ రామచంద్రరావు భారత ప్రతినిధిగా వెళ్ళారు

రైలు ప్రయాణాలకు తక్కువ చార్జీలు

అంధులు, క్షయ, కాన్సరు రోగులకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

అంధులకు, క్షయ, కాన్సరు వ్యాధి పీడితులకు రైలు ప్రయాణాలలో కొన్ని సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వంలోగడ చేసినదనీ, ఆ సౌకర్యాలను పొందడానికి ఆ ప్రయాణీకులు అనుసరించవలసిన విధానం విషయంలో యింకా కొన్ని సందేహాలున్నట్లు తెలుస్తున్నదనీ, అందువల్ల ప్రభుత్వం తిరిగి యీ క్రింది ప్రకటనను చేస్తున్నదనీ రైల్వే మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనచేసింది.

ఆ ప్రకటనలో యిలావుంది -

"అంధ ప్రయాణీకుల విషయంలో యీ సౌకర్యాలు అన్ని రైలు ప్రయాణాలకు వర్తిస్తాయి అంధ ప్రయాణీకులు ఒక రిజిస్టర్డు మెడికలు ప్రాక్టీషనరువద్దనుంచి లేక అంధుల సంక్షేమ సంస్థ అధిపతినద్దనుంచి ఒక ధ్రువపత్రాన్ని తీసుకురావాలి" ఈ సర్టిఫికేటు చూపినమీద వారికి కన్సెషన్ మంజూరు చేయబడుతుంది

క్షయ, కాన్సరు వ్యాధి బాధితులు ఆస్పత్రిలో చేరడానికి లేక ఆస్పత్రి నుంచి విడుదల అయినప్పుడు చేసే ప్రయాణాలకు మాత్రం యివి మంజూరు చేయబడతాయి వైద్య పరీక్షలకు వారు చేసేప్రయాణాలకు యివి యివ్వబడవు ఈ సౌకర్యాలను వినియోగించుకోడానికి వారు ఆ ఆస్పత్రి లేక చికిత్సా కేంద్రం లేక ఆరోగ్య కేంద్రం యొక్క ప్రధానోద్యోగినుంచి ధ్రువ పత్రాన్ని తీసుకురావాలి ఆస్పత్రులలోను, వైద్య చికిత్సా సంస్థలలోను చేరగోరే కాన్సరు రోగులు, జిల్లా వైద్య అధికారినుంచి కూడా ధ్రువ పత్రాన్ని తీసుకురావచ్చును రైల్వే అధికారులకు దీనిని చూపిన తర్వాత ఏ స్టేషనునుంచి ఏ స్టేషనుకు ప్రయాణం చేసేదీ వారు నమోదు చేస్తారు ఆ తర్వాత తక్కువ చార్జీ టిక్కెట్లు పొందవచ్చును

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె వి నర్సింగరావు ఏప్రిల్ 12వ తేదీన బయలుదేరి వాల్తేరు వెడుతున్నారు విజయనగరం తదితర ప్రదేశాలలో పర్యటించి ఆయన ఏప్రిల్ 19 కు రాజధానికి తిరిగివస్తారు.

ఇదంతా ఎన్నికల్ని వెనుకవేసేందుకే

పాకిస్థాన్ రాజకీయకల్లోలస్థితిపై సుహ్రావర్దీ వ్యాఖ్య

కరాచీ, ఏప్రిల్ 2

"పాకిస్థాన్‌లో రాజకీయ పరిస్థితి చాల క్లిష్టంగా ఉంది. తీవ్ర పరిస్థితు లేర్పడుతున్నాయి ప్రజలమనస్సుల్లో ఏదో ఒక తేటతెల్లంకాని గజిబిజితనం సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇదంతా ఎన్నికలు వాయిదా వేసేందుకు ఎత్తుగడగా తోస్తున్నది అందువల్ల ఎన్నికలుతొందరలో జరిగేట్లు చూసేందుకై ప్రజాస్వామ్య పక్షాలన్నీ కలిసి పనిచేయాలి" అని అవామీలీగ్ నాయకుడు హెచ్ ఎస్ సుహ్రావర్దీ నేడు న్యూస్ విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నాడు

తూర్పు పాకిస్థాన్‌లో అవామీలీగ్ ప్రభుత్వంపై జరుగుతున్న ప్రయత్నాలు ఫలించితే మాత్రం మొత్తము యావత్తు నానారసాభాసు కాగలదని సుహ్రావర్దీ అన్నాడు అదే జరిగితే దేశమంతా అస్తిమితస్థితిలోపడిపోయేదనీ అరాజకం ప్రబలేదనీ సుహ్రావర్దీ భావించాడు దీని ఫలితం పశ్చిమపాకిస్థాన్‌లో గల కేంద్ర పాకిస్థాన్ ప్రభుత్వం మీద కూడా పడకపోదని ఆతడన్నాడు. ఇదంతాజరిగితే ప్రజాస్వామ్య పద్ధతి మంట కలిసి అరాచకాన్ని అణచేందుకు నిరంకుశత్వం ప్రబలి జనరల్ ఎన్నికలు వెనుకబట్టడానికి అవకాశం ఉంగవి సుహ్రావర్దీ అన్నాడు

ఒక ప్రశ్న కాతడు జవాబిస్తూ కంటోలుచేయబడిన ప్రజాస్వామ్యమంటే అది చచ్చిన శవంతో సమానమేనని అసలు ప్రమాదం రానున్న నిరంకుశత్వంవల్ల ఏర్పడగలదనీ సుహ్రావర్దీ పేర్కొన్నాడు

ప్రభుత్వ విదేశాంగ విధానంమీద ఆతడు వ్యాఖ్యానించ నిరాకరించాడు గాని పదేపదే ప్రశ్నించగా తటస్థవిధానంపేరుతో మోసగింపు జరుగుతున్నదనీ మోసం ఫలిస్తున్నదనీ అన్నాడు

త్వరలో అవామీలీగ్ ప్రధానికై ఆతడు పశ్చిమ పాకిస్థాన్‌లో పర్యటిస్తాడట

బక్షిగులాం మహ్మద్‌కు ఉభయ కార్పొరేషన్ల సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 2

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ యిక్కడికి వచ్చినప్పుడు 8వ తేదీన ఉభయనగరాల కార్పొరేషన్లు పౌరసన్మానాన్ని అందజేయడానికి నిశ్చయించాయి

బక్షీగులాంమహ్మద్ ఏప్రిల్ 7 వ తేదీన సాయంత్రం 7-30 లకు ఎగ్జిబిషన్ మైదానంలో ఆంధ్ర ప్రదేశ్ నేషనలిస్టు కాశ్మీర్ ఫ్రంట్ ఆధ్వర్యాన జరిగే బహిరంగసభలో ప్రసంగిస్తారు. 8 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఆయన ప్రకాశంహాలులో కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతారు

రాష్ట్ర స్వతంత్ర శాసన సభ్యుల పర్యటన

మే 10 నుండి కేరళ, మద్రాస్, మైసూరు రాష్ట్రాలలో

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని 9 మంది స్వతంత్ర సభ్యుల గ్రూపు మే 10 వ తేదీనుండి కేరళ మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో 20 రోజుల పర్యటన జరుపుతుంది ఆయా రాష్ట్రాలలో సాగుతున్న పరిపాలనా విషయక సంస్కరణలు అభివృద్ధి కార్యక్రమాల్ని గ్రూపు పరిశీలిస్తుంది

రాష్ట్ర శాసన సభలోని స్వతంత్ర సభ్యుల గ్రూపు నాయకుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య యీ విషయం నేడు వెల్లడించారు.

శ్రీ అచ్యుతరెడ్డికి అభినందనలు

తెలంగాణా ప్రాంతీయకమిటీ అధ్యక్షునిగా ఎన్నికయిన సందర్భాన

హైద్రాబాద్, ఏప్రిల్ 2

తెలంగాణా ప్రాంతీయ కమిటీకి అధ్యక్షునిగా కె అచ్యుతరెడ్డి ఎన్నికయిన సందర్భంగా హైద్రాబాదు రాష్ట్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం నిన్న సాయంత్రం హైదరాబాదు కోఆపరేటివ్ ఎక్స్ బ్యాంకు లిమిటెడ్ ఆవరణలో అభినందనసభను ఏర్పాటు చేసినది

యూనియన్ కార్యదర్శి పి. అమరేంద్ర నాయుడు, జి వెంకటస్వామి ఎమ్ ఎల్ ఎ గారలు మాట్లాడుతూ తెలంగాణా ప్రజల ప్రయోజనాల రక్షణకు శ్రీఅచ్యుతరెడ్డిగారు ఘట్టిగా కృషిచేయగలరని ఆశాంక్షించారు

శ్రీ అచ్యుతరెడ్డిగారు తాను శక్తి వంచన లేకుండా తెలంగాణా ప్రజల ప్రయోజనాల రక్షణకు పాటుపడగలమన్నారు శ్రీ అచ్యుతరెడ్డి హైదరాబాదు సహకార అపెక్స్ బ్యాంకు అధ్యక్షులు, వీరు సహకార ఉద్యమ వ్యాప్తి బాగా కృషి చేయవలసినదిగా ఉద్యోగులకు సలహా ఇచ్చారు

లోకసభకు ఉపఎన్నిక

ఆజాద్ మృతి వలన ఏర్పడిన ఖాళీని పూరించడానికి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మౌలానా ఆజాద్ మృతి వలన లోకసభలో ఏర్పడిన ఖాళీని పూరించడానికి గుర్గాన్ నియోజక వర్గంలో మే 30 జూన్ 12 వ తేదీలలో పోలింగ్ జరుగుతుంది. నామినేషను దాఖలు చేయడానికి ఆఖరి రోజు ఏప్రిల్ 11.

ఏర్‌లైన్స్ కార్పొరేషన్ నిర్ణయం

మద్రాసు, ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరమైన హైద్రాబాదుకు ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రధాన రేవు పట్నంగా నౌకా నిర్మాణ కేంద్రంగా ప్రఖ్యాతికి వస్తున్న విశాఖపట్నానికి మధ్య త్వరలో విమాన సర్వీసు ప్రారంభం కాగలదని నేడు తెలియవచ్చింది.

ఈ విమాన సర్వీసు బహుశా జూన్ నెల నుండి ప్రారంభమౌతుందట,

ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్‌వారు వచ్చే జూన్‌నుండి విమాన సర్వీసును హైద్రాబాద్- విశాఖపట్నాల మధ్య ప్రారంభించడానికి నిశ్చయించారు.

జూన్‌లో ఢిల్లీ-మద్రాసు- కలకత్తా రూటుమీద వైకౌంట్ విమానాన్ని నడుపడానికి కార్పొరేషన్ నిశ్చయించింది. ఈవిమానాలు ఢిల్లీలో ఉదయము బయలుదేరి, మధ్యాహ్నం కలకత్తాచేరి మద్రాసుకు కూడా పోయి తిరిగి రాత్రికి ఢిల్లీ చేరుకుంటాయి

మద్రాసు-విశాఖపట్నం- హైద్రాబాదుల్ని, విశాఖపట్నం- భువనేశ్వర్, కలకత్తాలను కలుపుతూ ఫీడర్ సర్వీసుల్ని నడుపాలని కూడా ఏర్‌లైన్స్ కార్పొరేషన్ నిర్ణయించింది.

(యు. పి. ఐ.)

80 మంది కండక్టర్లు డైవర్లకు ఉద్యోగాలు

బస్‌రూట్లు జాతీయం చేయబడిన కృష్ణా జిల్లాలో

హైద్రాబాద్, ఏప్రిల్ 2

కృష్ణాజిల్లాలోని బస్ రూట్ల లో కొన్నిటిని జాతీయం చేసిన ఫలితంగా కార్పొరేషన్ ఇంతవరకూ ప్రయివేటు బస్‌లలో ఉంటున్న 80 మంది డ్రైవర్లు, కండక్టర్లను తీసుకొన్నది

రోడ్డురవాణా జాతీయం చేయబడిన ఫలితంగా బస్ యజమానులచే రిక్రూటు చేయబడేవారికి కొన్ని నియమాలకు లోబడి, ప్రాధాన్యం యివ్వబడుతుందని ఒక అధికార ప్రతినిధి అన్నారు

తెలంగాణలోఉన్న బస్‌ల జాతీయకరణ నిన్న ఆంధ్ర జిల్లా అయిన కృష్ణకువి స్తరించబడింది రెండుముఖ్యమయిన రూట్లు విజయవాడ- మచిలీపట్నం, విజయవాడ- గుంటూరు రూట్లలో బస్ రవాణా జాతీయంచేయబడింది ఇదిశాక హైద్రాబాద్ నుండి ఒడరేవు మచిలీపట్నంకు (800మైళ్ళు) ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసు ఏర్పాటు చేయబడింది

తెలంగాణాలో రోడ్డు రవాణా లోగడనే జాతీయం చేయబడింది

అక్కడ 400 బస్‌లు నడుస్తున్నవి

క్రమేణా ఆంధ్రలో కూడ బస్ రూట్లను (బస్సెండ్లలో) జాతీయం చేయాలని సంకల్పించ బడుతున్నది.

(యు. పి ఐ)

జీవిత భీమా కార్పొరేషన్ ఉద్యోగులకు అధిక కరవు భృతి

లోకసభలో ఆర్థిక మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

లోకసభలో శ్రీ తంగం ప్రశ్నకు వ్రాత పూర్వకంగా జవాబిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి 1958 జనవరి 1 నుండి జీవిత భీమా కార్పొరేషన్‌వారు తమ ఉద్యోగులకు అధిక కరవు భృతిని మంజూరు చేశారని తెలిపారు నెలకు రు 50 కు తక్కువ కాకుండా రు 250 కి ఎక్కువ కాకుండా ఉన్న వేతనం కలవారికి యీ కరవు భృతి వర్తిస్తుంది

ఈ అధిక కరవు భృతివల్ల 10500 మంది ఉద్యోగులకు లాభం చేకూరుతుంది.

169 ఏండ్ల వృద్ధుని మృతి

బొగుటా (కొలంబియా) ఏప్రిల్ 2

1889 లో జన్మించినట్లు చెప్పబడే జబీర్ పెరీరా ఉత్తరకొలంబియాలోని మొంటీరియాలో ఆదివారమునాడు చనిపోయాడు అతడు ప్రపంచంలో కెల్లా వయస్సులో పెద్దవాడు.

ధర్మాదాయ, పరిశ్రమల శాఖామాత్యులు

శ్రీ ఎ భగవంతరావు ఏప్రిల్ 2వ తేదీరాత్రి రైలులో విజయవాడకు బయలుదేరుతారు, విజయవాడనుండి కారులో మచిలీపట్టణం వెళ్ళుతారు అవనిగడ్డ, పులిగడ్డ, పెనుమూడి, రేపల్లె ప్రాంతాలు సందర్శిస్తారు 6వ తేదీనుండి 9 వ తేదీ వరకు రేపల్లె తాలూకాలో పర్యటిస్తారు

అవిశ్వాస తీర్మానంపై అనుమతికోసంమైసూరు కాంగ్రెసువాదుల ప్రయత్నం -

ప్రతినిధివర్గం ఢిల్లీకి వెళ్తున్నది

బెంగుళూరు, ఏప్రిల్ 2

మైసూరు శాసనసభ కాంగ్రెసు పార్టీలోని అసంతృప్తవాదులవర్గం యీవేళ యిక్కడ సమావేశమై కాంగ్రెసు హైకమాండుతో అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన సమస్యను గురించి చర్చించేందుకు ఒక ప్రతినిధివర్గాన్ని ఢిల్లీకి పంపాలని నిశ్చయించింది

ఈ అసంతృప్తవాదులవర్గమే నిజలింగప్ప మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం ప్రతిపాదించాలని తలపెట్టిఉన్న విషయం పాఠకులకు తెలిసినదే

బొంబాయి మాజీడిప్యూటీ మంత్రి శ్రీ బిడి జత్తి నేడు విమానంలో ఢిల్లీ వెళ్లారు మైసూరు ఎగువ శాసనసభ మాజీఅధ్యక్షుడు శ్రీ టి సుబ్రహ్మణ్య, హనుమంతయ్యప్రభుత్వంలోమంత్రిగా పనిచేసిన శ్రీ హెచ్ ఎం చెన్నబాసప్ప, శ్రీకొల్లూరుమల్లప్పలు రేపు ఢిల్లీ వెళ్తారని అనుకుంటున్నారు

ఎగువసభ ఉపాధ్యక్షుడు శ్రీ కె కె రెట్టి, శ్రీ బసవలింగప్ప కూడా న్యూఢిల్లీ వెళ్తారని తెలుస్తున్నది

హోంశాఖామాత్యులు శ్రీ కె వి రంగారెడ్డి ఏప్రిల్ 4వ తేదీ ఉదయము కారులో బయలుదేరి మొగల్‌గిద్ద, షాద్‌నగర్ ప్రాంతాల పర్యటనకు వెళ్ళుతారు తిరిగి అదేరోజు సాయంత్రం 6 గంటలకువారు హైద్రాబాదు చేర్తారు

శిఖరాగ్ర చర్చలవైఫల్యానికి కృశ్చేవ్ ఇష్టపడడు

అడినోవర్ భావన

లండన్, ఏప్రిల్ 2

శిఖరాగ్ర చర్చలకు మార్గంపరిచేసే నిమిత్తం వాతావరణం సమకూర్చే నిమిత్తం సోవియట్ యూనియన్‌కు పాశ్చాత్యరాజ్యాలు త్వరలోనే విదేశాంగమంత్రుల సమావేశం యీవెలా ఖరుకు ఏర్పాటు కావాలని సూచించగలవని "డెయిలీమెయిల్" విలేఖరితో ఇంటర్వ్యూ సందర్భంగా పశ్చిమజర్మనీ ఛాన్సెలర్ కోనార్డు అడెనోవర్ వెల్లడించాడు.

స్టాలిన్ తర్వాత రష్యాలో అధిపత్యం నిర్వహిస్తున్న ప్రధానవ్యక్తిగా నికిటా కృశ్చేవ్ తన ప్రాముఖ్యాన్ని పమాత్రం తగ్గించుకోడం యిష్టపడడు కావున శిఖరాగ్ర సమావేశం ఏ విధంగానూ విఫలం కావడానికి కృశ్చేవ్ తలపెట్టబోడని అడినోవర్ భావించాడు

ఇంకా కృశ్చేవ్ పరిస్థితి స్టాలిన్ పరిస్థితి అంత సుదృఢంగా కాలేదు కృశ్చేవ్‌లాగానే మునుపు స్టాలిన్ కూడా ప్రధానిగా పార్టీ కార్యదర్శిగా పనిచేశాడు అని అడినోవర్ పేర్కొంటూ అమెరికా మునుముందు తలపెట్టిన అణ్వస్త్ర ప్రయోగాలు అవి సాధారణ మయినవే అయితే- మానుకొని సోవియట్ రష్యాపద్ధతిని అనుసరించడం మంచిదని అభిప్రాయం వెల్లడించాడు కాని అంతర్గ్రహ వేధులకు వ్యతిరేకంగా రక్షణోద్దేశంగల ప్రయోగాలు తలపెట్టినట్లయితే వాటి నిసాగించవలసిందేనని అడినోవర్ అన్నాడు.

అడినోవర్ ఏప్రిల్ 18న లండన్ వెళ్తున్నాడు ఈలోగానే వాటోసమావేశములో జర్మనీలో ఉండే బ్రిటిష్ సేనల వ్యవహారం పరిష్కారం కాగలదని ఆయన ఆశించాడు

ఆ యేండ్లనుండినానుతున్న కేసుకు పరిష్కారం

వలియుదౌలా వారసత్వపు విచారణ కేసులో ప్రతికక్షుల రాజీ

హైద్రాబాద్, ఏప్రిల్ 2

వలియుద్దౌలా వారసత్వపు విచారణ కేసు చిట్టచివరకు పరస్పరం ఉభయపక్షాలవారూ రాజీపడిన పరిస్థితుల్లో ఒక పరిష్కారానికి గురైంది ఈ కేసు దాదాపు 19 సంవత్సరాలుగా నడుస్తున్నది

ఈకేసులో ప్రఖ్యాత న్యాయవాధికి రే తేజ్‌బహద్దర్ సప్రూ, భారత అటార్నీ జనరల్ శ్రీ ఎం. సి సెతల్వాడ్, శ్రీ జి. ఎస్ ఫాటక్‌లు పని చేశారు

నవాబ్ వలియుద్దౌలాఒకపాయిగా ప్రముఖుడు ఈతడు ఒకప్పుడు హైదరాబాద్‌కు ప్రధానిగా పని చేశాడు కూడా హోరోలోని పబ్లిక్ స్కూల్లో విద్యప్రారంభించి యీతడు ఇంగ్లండులోని సాండ్‌హర్స్ట్ రాయల్ మిలిటరీ పాఠశాలలో విద్య పూర్తి చేశాడు.

ఈ కేసు సుప్రీంకోర్టు విచారణలోకి రెండు పర్యాయాలు వచ్చింది- ఫలితంగా ఒక విచారణ జరిపించాలని తేల్చబడింది, తుట్టతుదకు యీ కేసును పట్టుకొని కోర్టుల వెంట తిరగడము పూర్తిగా కాలయాపనకు ద్రవ్య నష్టానికి తప్ప వేరే కాదని ఉభయ పక్షాలవారూ నిర్ధారించుకున్నారు.

వారసత్వంకోసం పోటీ పడుతున్న ముగ్గురు నవాబులకు పుట్టిన ముగ్గురు కుమారులు నవాబ్ హాలీద్ జంగ్, నవాబ్ రషీద్ జంగ్, నవాబ్ కుతుబ్ యార్ జంగ్‌లు కలిసి ఒక నిర్ణయానికి వచ్చి పరస్పర పరిష్కారం ద్వారా కేసును వదులుకున్నారు

ఉపాధ్యాయుల వేతనాల హెచ్చింపు సమస్య

చాల రాష్ట్రాలు సహకరించడంలేదని లోకసభలో విద్యామంత్రి డా॥ శ్రీమాలి వెల్లడి

తృతీయ ప్రణాళికలోదేశమంతా నిర్బంధోచితవిద్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశమంతటా నిర్బంధోచిత ప్రాథమిక విద్య ప్రవేశ పెట్టబడగలదని భావించబడుతున్నట్లు విద్యామంత్రి డా॥ శ్రీమాలి నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు

ఉపాధ్యాయుల జీతాల్ని హెచ్చించడంలో చాల రాష్ట్రాలు సహకరించడంలేదని ఆయన అన్నారు వేతనాల హెచ్చింపుకయ్యే ఖర్చులో సగం కేంద్రం భరిస్తుంది

జైలులోపరీక్ష

జేరెల్లి, ఏప్రిల్ 2

జైలు అధికారుల పర్యవేక్షణలో జిల్లా జైలులో యిక్కడ ఏడుగురు ఇంటర్మీడియట్ పరీక్షకు వ్రాశారు

గురువారంనాడు ముగ్గురు బాలికలపై అసహ్యంగా ప్రవర్తించినందుకు ఈ విద్యార్థుల్ని అరెస్టుచేశారు. అయినా పరీక్షకు కూర్చుండనిచ్చారు

(హెచ్ టి)

ఎగువ సభకు ఎన్నికలు

పోస్టుద్వారా ఓటింగ్ గాక స్వయంగావచ్చి ఓటు వేయాలని ఎన్నికల కమీషన్ భావం

హైద్రాబాదు, ఏప్రిల్ 2

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు జరిగే ఎన్నికలలో పోస్టల్ బ్యాలట్ విధానానికి బదులు స్వయం బ్యాలట్ విధానాన్ని ఎన్నికల కమీషన్ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం పోస్టుద్వారా ఓటుచేసే పద్ధతికి అనుకూలతను వెలిబుచ్చినది. అయితే గత అనుభవం దృష్ట్యా పోస్టల్ బ్యాలట్ విధానంలో చాల లోపాలు జరగడానికి అవకాశం ఉంటుందని ఎన్నికల కమీషన్ భావించినది

ఎగువసభ నియోజకవర్గాలు చాల పెద్దవి గనుక స్వయంగా వచ్చి ఓటు దేయాలంటే చాల ఖర్చు తుందని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది

90 మంది సభ్యులుండే ఎగువశాసన సభకు ఎన్నికలు జూన్ మాసాంతానికి పూర్తి కాగలవని భావించ బడుతున్నది వచ్చేనెలలో ఎన్నికల కార్యక్రమం ప్రకటించబడుతుంది

(యు పి ఐ)

సాంఘిక సంక్షేమ కార్యక్రమాల ప్రగతి

ప్రణాళికా రచనా సంఘంచే గ్రంథం ప్రచురణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

భారత ప్రభుత్వం యొక్క వివిధ మంత్రిత్వశాఖల యొక్క, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క, అనధికారుల సంస్థల యొక్క సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను ప్రణాళికా రచనా సంఘం తొలిసారిగా సమగ్ర సమీక్ష జరిపి, ఆ సమీక్షను భారత దేశంలో 1951-61 సంవత్సరాలమధ్య సాంఘిక సంక్షేమ పథకాలు-వాటి ప్రగతి అనే శీర్షికతో గ్రంథరూపంలో వెలువరించనున్నది

తొలి పంచవర్ష ప్రణాళికా అమలులోకి వచ్చిన 1951వ సంవత్సరంనుంచి ద్వితీయ ప్రణాళికా కాలం ఆఖరు అయిన 1961వ సంవత్సరం వరకూ జరిగిన సాంఘిక సంక్షేమ కృషి యిందులో వివరించబడింది

ఈ గ్రంథ ప్రచురణకు తోడ్పడే నిమిత్తం ప్రణాళికా రచనా సంఘం శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ అధ్యక్షత క్రింద ఒక సలహా సంఘాన్ని నెలకొల్పింది కేంద్ర మంత్రిత్వశాఖల సాంఘిక సంక్షేమ శాఖల ప్రతినిధులు యిందులో నున్నారు.

1951–56 సంవత్సరాల మధ్యగల విధానాలు, కార్యక్రమాలు, కార్యకలాపాలను సమగ్ర సమాచారం, ద్వితీయ ప్రణాళికకు సంబంధించిన అత్యమైన సమాచారం యీ గ్రంథములో పొందుపరచబడగలదు.

లక్ష్మీదేవితండాలో అగ్నిప్రమాదం

భువనగిరి, ఏప్రిల్ 2

చీకటిమామిడి వర్ధగల లక్ష్మీదేవి తండాలో 30 వ తేదీ సాయంకాలము నాల్గు గంటలకు 60 ఇండ్లకునిప్పంటుకొన్నది ప్రాణనష్టంకలుగలేదు. కాని ఆస్తినష్టం ఒక లక్షన్ వేలవరకు కలిగినది తండాప్రజలు కాలూకా కాంగ్రెస్ అధ్యక్షులవద్దకు వచ్చి రబ్బికిస్తు మాఫీ చేయుటకు ఇండ్లవసతి కల్పించుటకు ప్రభుత్వం సహాయం చేయించవలసినదిగా కోరినారు

కాశ్మీరు శాలువ

రు 2-8-0 మాత్రమే 98"×54", కొలతగల కాశ్మీరు శాలువ రు 2-8-0 లకు వస్తోంది పోస్టేజీ అదనం స్టాకు పరిమితంగా ఉంది విలాసం ఇంగ్లీషులో వ్రాయండి

Kashmiri Shawl House
Durgiana [S- 27] Amritsar

15 జువెల్స్ చేతి గడియారం
"ఆరు రూపాయలకే



ఆరు రూపాయలలో 7 సంవత్సరాల గ్యారంటీతో 15 జువెల్స్ గల స్విస్ కయ్యారీ చేతి గడియారం మీకెక్కడా లభించదు రైల్ పద్ధతి ప్రకారం మేము పంపగలము పోస్టేజీ అదనం కొద్ది స్టాకు మాత్రమే కలదు. త్వరపడండి ఒప్పుదల కాకపోతే ముదరా గ్యారంటీ

నోట్ మీ చిరునామా ఇంగ్లీషులో వ్రాయండి

Swiss Watch Suppliers
(G. P H)
Faridabad (Punjab)

గురువారం 3 ఏప్రిల్ తేదీలందు పగలు 2-30 నిమిషాలకు ప్రత్యేక మ్యాటినీలు

'సతీసక్కుబాయి'
(తెలుగు)
కాళాగణం - ఎస్ వరలక్ష్మి కన్నాంబ, సూరిబాబు

దీపక్ మహల్
హైదరాబాద్.
(ఫోన్ 2697)
తగ్గింపురేట్లలో

నేడు మాత్రమే
మహీ ప్రొడక్షన్స్
'శ్రీగౌరీమాహాత్మ్యం'
(తెలుగు)
సూర్‌మహల్ టాకీస్
అంబర్‌పేట
ఎస్ ఎన్. ఎ. పి. విడుదల.
(CIMA)

శోభకృత్ సం॥ చైత్ర శు॥ చతుర్దశి ప 1-2 ఉ॥ సా 4-31 రా॥ వ 11-51 మొ. 1-18 వరకు (శాలివాహనశకము 13-1-1880) 1958 ఏప్రిల్ 3 గురువారము

వాసన

"మన దుఃఖము లన్నింటికి కారణము "వాసన" జీవితము సుఖమయమైనదే. కాని వాసనాక్షయమైన తరువాతనే ఆ సుఖము"

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఏప్రిల్ 3
గురువారము

రాజస్థాన్ కాలువ

గడచిన కొన్ని సంవత్సరాలలో మన దేశమున పెద్ద పెద్ద ప్రాజెక్టులు మరియు కాలువలు నిర్మింపబడినవి. పంటలకు నీరు లోటును నివారించుటకు ఇవి ఉద్దేశింపబడి, వ్యర్థముగా సముద్రములో పడిపోవును. వ్యవసాయ అవసరాలకొరకు ఉపయోగించుకొనుట జరుగుచున్నది. మన దేశ అభివృద్ధి ప్రణాళికలలో యీ ప్రాజెక్టులు మరియు కాలువలు ప్రప్రథమస్థానమును ఆక్రమించుచున్నవి మన దేశములోని నదుల నీరును సక్రమముగా ఉపయోగించుకొనినచో, పుష్కలముగా పంటలుపండి వానిని విదేశాలకు ఎగుమతిచేసి, విదేశ నాణెములను సంపాదించు అవకాశముకూడ కలదు. ఈ విధముగా నిర్మాణమగుచున్న కాలువలలో యీ వారము ప్రారంభోత్సవము జరిగిన రాజస్థాన్ కాలువ మిక్కిలి ముఖ్యమైనది. మన దేశములోనేకాక మొత్తము ఆసియా ఖండమున యీ కాలువ అన్నిటికన్న పెద్దదియని చెప్పబడుచున్నది.

పంజాబులో అయిదు నదులు కలవు. ఈ పంచనదుల వలననే ఆ రాష్ట్రమునకు పంజాబు అను పేరు వచ్చినది. భారతదేశ విభజనానంతరము పంజాబు రెండు ముక్కలైనది తత్ఫలితముగా యీ నదులుకూడ విభక్తము కాక తప్పలేదు. ఈ నాటికిని ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కాలువ నీరు ఉపయోగపు వివాదము పరిష్కారము కాలేదు. ప్రపంచ బ్యాంకు యీ పరిష్కారము కొరకు కృషిజేయుచున్నది. ఇప్పటివరకు ప్రపంచ బ్యాంకు వెల్లడిచేసిన అభిప్రాయము ప్రకారము యీ అయిదు నదులలో మూడింటి యొక్క అనగా రావి, సట్లజ్, బ్యాస్ అను మూడు నదుల యొక్క పూర్తిబలమును 1962 సంవత్సరమునుండి భారతదేశము మాత్రమే ఉపయోగించుకొనవలెనని నిశ్చయింపబడినది. ప్రస్తుతము రాజస్థాన్ కాలువయొక్క ప్రథమభాగము 1962 వ సంవత్సరమున పూర్తికాగలదని తెలియుచున్నది. అందుచేత యీ కాలువ నీరు ఉపయోగము ప్రపంచ బ్యాంకు నిర్ణయానుసారము జరుగగలదు

ఈ కాలువ నిర్మాణము ఫలితముగా పంజాబ్ రాష్ట్రమున ఇది నూటపదిమైళ్ళపొడుగుగా విస్తరించి, తరువాత రాజస్థాన్ రాష్ట్రములో ప్రవేశించగలదు. తాను ఉపయోగించుకొనిన తరువాత మిగిలిన జలాలను రాజస్థాన్ రాష్ట్రమునకు ఇచ్చుటకు పంజాబు రాష్ట్ర ప్రభుత్వము సమ్మతించుట ప్రశంసనీయము మరియు ఇతరులకు ఆదర్శపాత్రము రాజస్థాన్ ఎడారియను సంగతి అందరికి తెలిసినదే ఈ కాలువవలన రాజస్థానము సుజలమై, సస్యశ్యామలమై సుభిక్షముకాగలదు. ఇది అత్యంత ఆనందకరమైన సంగతి. రాజస్థాన్ ప్రజలకు యీ కాలువ కల్పవృక్షమునివెప్పుటలో యెటువంటి సందేహము లేదు

మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తియగువరకు యీ కాలువ నిర్మాణము పూర్తికాగలదని తెలియుచున్నది.

సాధారణముగా మన దేశములో ప్రాజెక్టులను మరియు కాలువలను నిర్మాణము చేసిన తరువాత వాని జలాలను సక్రమముగా ఉపయోగించుకొనుట జరుగుటలేదు. అనేక సందర్భాలలో సేద్యమునకు వినియోగించుకొనని భూమి వీని క్రింద చాలకలదు. రాజస్థాన్ కాలువ విషయములో ఇందుగూర్చి జాగ్రత్త వహించబడినట్లు తెలియుచున్నది. ఈ కాలువ క్రింద ఆయకట్టును తక్షణమే ఉపయోగములోనికి తీసికొని వచ్చుటకై రెవెన్యూ మరియు బందోబస్తు శాఖలవారు తగిన యేర్పాటులను గావించినారని తెలియుచున్నది. ఇది సంతోషకరమైన సంగతి. ఇందుకు రాజస్థాన్ ప్రభుత్వమును అభినందించవలసియున్నది మన దేశములోని ఇతర ప్రాజెక్టులు మరియు కాలువలకు సంబంధించిన ప్రభుత్వాలుగూడ వాని క్రింది భూమి పూర్తిగా వ్యవసాయముకొరకు ఉపయోగించుకొనుట జరుగునట్లు రాజస్థాన్ ఆదర్శము ననుసరించి యేర్పాటులు చేయగలవని ఆశించుచున్నాము.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆర్థిక శాఖ

శ్రీ సంజీవయ్యకు స్థానిక స్వపరిపాలనా ఆరోగ్యశాఖలుకూడ: శ్రీ పట్టాభి రామారావుకు అదనంగా సంఘ సంక్షేమశాఖ

రాష్ట్ర మంత్రుల పోర్టు ఫోలియోల పునర్విభజన

హైదరాబాద్, ఏప్రిల్ 2

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి స్థానే రాష్ట్ర ఆర్థిక మంత్రిగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నియమించబడినారు.

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలమంత్రిగా పదవీ స్వీకారం చేయడానికి ఢిల్లీకి బయలుదేరుతూ మార్చి 31 వ తేదీన రాష్ట్ర ఆర్థికమంత్రి పదవికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి యిచ్చిన రాజీనామాను గవర్నర్ నేటి ఉదయం ఆమోదించారు. ఫలితంగా కొందరు మంత్రుల పోర్టుఫోలియోలు పునర్విభజించబడినవి

ఇంతవరకూ స్థానిక స్వపరిపాలనా మంత్రిగా ఉన్న శ్రీ బ్రహ్మానందరెడ్డికి శ్రీ గోపాలరెడ్డి ఖాళీ చేసిన ఆర్థిక శాఖ యివ్వబడింది. ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తన ఆరోగ్య శాఖను కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు యిచ్చారు శ్రీ సంజీవయ్యకు స్థానిక స్వపరిపాలనా శాఖకూడ యివ్వబడింది. దీనితో యిప్పుడు హరిజనమంత్రి శ్రీ సంజీవయ్య కార్మిక, ఆరోగ్య స్థానిక స్వపరిపాలనా శాఖల్ని నిర్వహిస్తారు.

ఇంతవరకూ సంజీవయ్య నిర్వహిస్తున్న సంఘ సంక్షేమశాఖ విద్యామంత్రి శ్రీ బులుసు ప్రకాశరావట్టాభి రామారావుకు యివ్వబడింది.

ఇక ముఖ్యమంత్రికి సాధారణ పరిపాలన, పరిశ్రమలశాఖలు మిగిలినవి

ఇతర మంత్రుల పోర్టుఫోలియోలు మార్పుకు గురికాలేదు

ఆర్థికశాఖ రెవిన్యూమంత్రి శ్రీ కళా వేంకటరావుకు యివ్వబడుతుందని యింతకుముందు భావించబడింది. ఆయన కొంతకాలం ఆ పదవిని నిర్వహించారుకూడ కాని శ్రీ వేంకటరావు ప్రస్తుతం అతి ముఖ్యమైన భూసంస్కరణల సమస్యకు తన పూర్తిశక్తులాన్ని వినియోగిస్తున్నందున ఆయనను కదపరాదని ముఖ్యమంత్రి భావించారు.

శ్రీ గోపాలరెడ్డి రాజీనామా ఫలితంగా మంత్రి వర్గంలో ఏర్పడిన ఖాళీని యింతలో ముఖ్యమంత్రి పూరించకపోవచ్చు

జూన్-జూలై ప్రాంతంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడేవరకూ వేచి ఉండి ఆ తరువాత ఆంధ్రనుండి ఒకరిని, తెలంగాణనుండి ఒకరిని మంత్రి వర్గంలోనికి తీసుకోవడం జరుగుతుందని తెలుస్తున్నది (యు పి ఐ)

సమాధిలో సాధు మృతి

బొంబాయి, ఏప్రిల్ 2

మార్చి 26వ తేదీన సీలు చేయబడిన సమాధిలో ప్రవేశించిన 60 సంవత్సరాల సాధు ఒకరు నిన్నచనిపోయారు

గోధ్రాకు చెందిన సాధు బ్రహ్మానంద రామానంద బ్రహ్మచారి ఆరడుగులోతు, మూడు చదరపు అడుగుల మందంగల గుంటలోనికి 26వ తేదీన ప్రవేశించారు. ఆయనవెంట ఒక నీటి కుండ, ఒక అగ్గిపెట్టెను తీసుకొనివచ్చి ఏప్రిల్ 3వ తేదీన ఆగుంటనుండి వస్తానని చెప్పారు

సాధు లోపల ఉండగా అతని అనుచరులు ఆయనకు రక్షణగా ఉంటూ బయట ప్రార్థనలు జరిపారు నిన్న పదో దుర్వాసన రాగా పోలీసులకు తెలుపబడింది అప్పుడు సాధు మృత దేహాన్ని త్రవ్వితీసి శవపరీక్షకు పంపారు.

ఇండోనీషియా ప్రభుత్వానికి సోవియట్ సహాయం

లభించుటలేదని విదేశాంగమంత్రి సుబాండ్రియో వివరణ

జకార్తా, ఏప్రిల్ 2

ఇండోనీషియాలో చెలరేగినతిరుగుబాటుదార్ల అణచడములోసోవియట్ సభ్యత్వం తమకు ఏమీ సహాయమివ్వడం లేదని ఇండోనీషియా ప్రభుత్వ విదేశాంగమంత్రి సుబాండ్రియో ప్రకటించాడు

ఇండోనీషియాలో చట్టబద్ధమయిన తమ ప్రభుత్వము తీసుకొనే చర్యలు కమ్యూనిస్టు వ్యతిరేకుల అణచడానికి ఏమాత్రం ఉద్దేశింపబడినవి కావని దేశ శాంతిభద్రతల పరిపోషణకు మాత్రమే ఉద్దేశింపబడినవని తెలిపారుతీరు

ఇండోనీషియా ఫిలిప్పైన్స్ మధ్య ఏర్పడిన విభేదాలగూర్చి ఇవి దౌత్యస్థాయిలో పరిష్కరింపబడగలవని కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచార ప్రభావానికి ఫిలిప్పైన్స్ ప్రభుత్వం గురికాకూడదని సుబాండ్రియో కోరాడు ఇంకా వీరు పార్తోసాలోని జాతీయవైనా ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేస్తూ వైనా జాతీయవాదులు ఇండోనీషియాలోని తిరుగుబాటుదారులకు సహాయం చేయడాన్ని మానుకొనకపోయినచో తాము తీవ్రచర్యలు తీసుకొనవలసి రాగలదన్నారు

డెక్ ప్రయాణీకుల సంక్షేమం

పునర్నిర్మించబడిన సంఘం తొలి సమావేశం

మద్రాసు, ఏప్రిల్ 2

పునర్నిర్మించబడిన డెక్ ప్రయాణీకుల సంక్షేమ సంఘం తొలి సమావేశం 1958మార్చి 25వ తేదీన వాణిజ్య నౌకాశాఖ పిన్సిపాల్ ఆఫీసరు అధ్యక్షత క్రింద యిక్కడ జరిగింది

ప్రయాణీకుల నౌకలలోని డెక్ ప్రయాణీకుల స్థితిగతులు, టిక్కెట్లు, ప్రయాణానుమతి పత్రాలకు సంబంధించిన సౌకర్యాలను చర్చించి, ప్రస్తుత పరిస్థితులను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని తీర్మానించబడింది

డెక్ ప్రయాణీకుల సంక్షేమ ఉద్యోగి, శ్రీ కె వి సుగవనేశ్వరన్, మార్చి 26న మద్రాసు రేవునుంచి బయలుదేరే యం వి సోనావతి నౌకలో రంగూను వరకూ ప్రయాణం చేసి మార్గమధ్యంలో డెక్ ప్రయాణీకుల సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని యీ సంఘం కోరింది ఆయన మార్చి 26న ఆ నౌకలో బయలుదేరి వెళ్లారు. మార్చి 30 వ తేదీకి రంగూనుచేరి, ఆ నౌకలోనే తిరిగి యిక్కడికి ఏప్రిల్ 7వ తేదీన వస్తారు

పంచదార ఉత్పత్తి నిలవలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

భారతదేశంలో 1958 మార్చి 15వ తేదీవరకూ 15 23 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయి, 7 16 లక్షల టన్నుల పంచదార విడుదల చేయబడినదనీ గత సంవత్సరం ఇదేకాలంలో 18 59లక్షలటన్నులు ఉత్పత్తయి,7 40 లక్షల టన్నులు విడుదలయినదనీ, 1958 మార్చి 15వ తేదీనాటికి ఫ్యాక్టరీలవద్ద 12 86 లక్షల టన్నుల పంచదార నిలువ వున్నదనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన పంచదార, వనస్పతి శాఖ డైరక్టరు కార్యాలయం ఒక పత్రికా ప్రకటన చేసింది

భీమాకార్పొరేషన్‌కు ఎక్కువ పని

మరో రెండు భీమాకంపెనీల పనిని అప్పగించాలని సంకల్పం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

భారత్ ఇన్స్యూరెన్సు కంపెనీ, జూపిటల్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెనీల వ్యాపారాన్ని జీవిత భీమాకార్పొరేషన్‌కు తరలించాలనే ప్రతిపాదనను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నదని లోకసభలో నేడు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి ఆర్ భగత్ శ్రీ ఎస్. ఎం బెనర్జీ అడిగినప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు

అంతిమ నిర్ణయం ఎప్పుడు గైకొనబడుతుందని ప్రశ్నించగా ఈ విషయమిప్పుడు కోర్టులలో ఉన్నదనీ, అందువలన యిప్పుడే ఆ కంపెనీలను కార్పొరేషన్‌కు తరలించడంలో కొన్ని యిబ్బందులున్నవనీ ఆయనన్నారు

ఈ రెండు కంపెనీల ఉద్యోగులకూ కార్పొరేషన్ ఉద్యోగులతో సమానంగా జీతాలు, సౌకర్యాలు లభించాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఉపమంత్రి అన్నారు.

పేనెల్ నుండి హైకోర్టు జడ్జీల నియామకం

న్యాయమంత్రుల సూచన పరిశీలనలోనున్నదనిపంత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

హైకోర్టు న్యాయమూర్తుల్ని అప్రూవ్ చేయబడిన అఖిలభారత పేనెల్ నుండి నియమించాలనేన్యాయశాఖ మంత్రుల సమావేశములోని సూచన పరిశీలనలో నున్నదని హోంమంత్రి పండిట్ గోవిందవల్లభ్ పంత్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

ఎన్నికలలో ఓడిపోయినవారినిజడ్జీలుగా నియమించ వచ్చునా? ఎన్నికలలో ఓడిపోయిన అరుమాసాలలోగా జడ్జీలుగా నియమించబడినవారిసంఖ్య ఎంత? అని నేడు లోకసభలో శ్రీ సాధనచంద్ర గుప్త, సుచిమన్ ఘోష్ ప్రశ్నించారు కాని స్పీకర్ ఈప్రశ్నను అనుమతించలేదు

ఎన్నికలంటే పంచాయతీఎన్నికలు కూడ కావచ్చునని, పంచాయితీఎన్నికలలో ఓటమి అతడు జడ్జిగా నియమించడాన్ని నిషేధించదని స్పీకర్ అన్నారు

1957లో నియమించబడినహైకోర్టు న్యాయమూర్తులలో ముగ్గురే బయటి రాష్ట్రాలవారుగా ఎందుకున్నారు? మూడోవంతు మందిని అలానియమించాలి కదా? అని శ్రీ తంగమన్ ప్రశ్నించగా నిజానికి ఐదుగురు జడ్జీలు బయటిరాష్ట్రాలవారనిపంత్ అన్నారు ఈ విషయంలో నియమాలను పాటించడం చాల కష్టమని ఆయనన్నారు ఆయారాష్ట్రాలను కేంద్రం వచ్చుబెప్పవలసి ఉన్నదనీ, బయటి రాష్ట్రాలలో పనిచేయడానికి యిష్టగించే సరియైన జడ్జీలను సంపాదించాలనీ శ్రీ పంత్ అన్నారు

రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి కీలకం

సంగారెడ్డిలో రాష్ట్ర వ్యవసాయమంత్రి ప్రసంగం

సంగారెడ్డి, ఏప్రిల్ 2

ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖా మంత్రి పెద్ది రెడ్డి తిమ్మారెడ్డిగారు ది 30-3-1958 సాయంత్రము 6 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ ఫల పరిశోధన కేంద్రమునకు విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భమున జరుపబడిన సమావేశములో వ్యవసాయదారుడు దేశములో యెంతభాగుపడిన ప్రజలంత బాగుపడెదరనిరి పట్టణవాసులకు మంచి ఆహారము పండిపంటలు బాగుగా యుండవలెనన్న పల్లెలందుండు వ్యవసాయదారు డవియన్ని సమృద్ధిగా ఉత్పత్తి చేయుటకు తోడ్పడ వలయునని మంత్రిగారు అనిరి గొర్రెబలసినగొల్ల వానికే లాభము కేవలము ఉపన్యాసమిచ్చుటయం దెంతమాత్రము లాభముండదు పల్లెప్రజల బాగోగులు జాగ్రత్తగా చూచుచుండ వలయును, పోరంబోకు, గాయిరాను, రాళ్ళు రప్పలతో కూడియుండు భూములు సత్వరము పల్లెప్రజల పేర పట్టాజేసి తోటలు ఫలవృక్షములు పెంచుటకై ప్రభుత్వము ఎక్కువ చిక్కులు లేక తొందరగా వారికి ముట్టేటట్లు చేయవలయును అన్నారు వీరు ఎక్కువ గాయిరాను గుట్టలుగల భూముల ప్రభుత్వము ఆయా ప్రాంత కలక్టర్ల స్వాధీనమందు ఉంచి వెదురు చెట్లు పంటచెరుకుచెట్లు పెద్దపెద్ద ఫలవృక్షములు పెరిగేటట్లు చేయవలెను ప్రజల అవసరముతీరును ఈ విధముగా ప్రభుత్వమునకు ఆదాయముకలుగును శాసనములు తయారు చేయబడుచున్నవిగాని సామాన్యప్రజలకు అవి తెలియనందున మధ్యవర్తులు ప్రజలకు వేరేప్రచారము బోధపరిచి లాభము పొందుచున్నారు అట్లుగాక శాసనములునేయ పూర్వము వానిగూర్చి ప్రజల ఉద్దేశమును ప్రభుత్వము కనుగొనుట అతి ఆవశ్యకము. ప్రభుత్వము ప్రజలు వేరేయని భావింపక ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలతో గూడి వారికి యేయే అవసరములు కలవో తెలుసుకొనవలయును గ్రామకరణము ఆయా గ్రామ ప్రజల అవసరములు ప్రభుత్వమునకు యెప్పటికప్పుడు తెలుపుచుండవలయును ఉద్యోగులు కనుగొనుచుండని యెడల నష్టములు కలుగుట యేగాక ప్రజలలో అశాంతి కలుగును. చెఱువు కుంటల మరామత్తు ప్రమత్తతతో జరిగిన ఆహారోత్పత్తి కుంటుబడును దేశాభివృద్ధి రైతు యొక్క అభివృద్ధియని ప్రజలు ప్రభుత్వముతో సన్నిహితులగుటకు వ్యవసాయసంఘముల ఏర్పరచుకొని ప్రభుత్వమునకు యెప్పటికప్పుడు విన్నవించుకొనుచుండవలయును ఆంధ్ర ప్రభుత్వము పల్లెలకు విద్యుచ్ఛక్తి యిచ్చి తద్వారా నీటిసరఫరాచేయించి ఆర్థికాభివృద్ధికి దోహద మిచ్చుచున్నది. అని మంత్రిగారు తెలిపారు.

పార్లమెంట్ లైబ్రరీకి ప్రభుత్వ పుస్తకాలు

అన్నీ సరఫరా చేయబడునని ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధాని నెహ్రూ జోక్యం కల్గించుకొంటూ సాహిత్య అకాడమీ గ్రంథాలు వాటి అనువాదాలు పార్లమెంటు గ్రంథాలయంలో ఉంచబడుతాయన్నారు

ఈ దేశంలో ఎప్పుడు ఏ పుస్తకం ప్రచురించబడిన ఒక కాపీపార్లమెంటు గ్రంథాలయానికి పంపబడుతున్నదని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ పేర్కొన్నారు

శ్రీ నెహ్రూ అయితే మేము మరో కాపీని సంపుతాము (నవ్వు)

సాహిత్య అకాడమీ బహుమతులిచ్చిన గ్రంథాలు యితర భాషలలోనికి అనువదించ బడుతవా అని శ్రీ ఘోషల్ ప్రశ్నించారు అవునని విద్యామంత్రి డా॥ శ్రీమాలి అన్నారు కొన్నిపుస్తకాలు యిప్పటికే అనువదించబడినవనీ, మంచి పుస్తకాలన్నీ అప్పుడప్పుడు తర్జుమా చేయబడుతాయనీ ఆయనన్నారు.

శ్రీ భగవతి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ 1957లో అస్సాం ప్రభుత్వం సాహిత్య వర్కుషాపును నిర్వహించినదనీ, రెండో దానిని నెలకొల్పే ప్రతిపాదన లేదనీ శ్రీమాలి అన్నారు అట్టి ప్రతిపాదనను ఎవరు చేసినా ప్రభుత్వం సంతోషంతో పరిశీలించ గలదని మంత్రి అన్నారు

....

బుడాపెస్టుకు కృశ్చేవ్ ప్రయాణం

మాస్కో, ఏప్రిల్ 2

అధికారపూర్వకంగా ఆస్ట్రియాలో పర్యటించే నిమిత్తం సోవియట్ ప్రధాని నికితాక్రుశ్చేవ్ నేడు విమానంలో బుడాపెస్టుకు బయలుదేరి వెళ్ళినట్లు టాస్ వార్తా సంస్థ పేర్కొన్నది

బాలికను అపహరించిన ముగ్గురి అరెస్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఒక యువతిని అపహరించిన ముగ్గురిని నేడు పహాడ్‌గంజ్ పోలీసులు అరెస్టుచేశారు

మొరాదాబాద్‌కు చెందిన సరళ అనే ఈ బాలికను ఆమె పొరుగింటి స్త్రీ ప్రేమ అరుమాసాలక్రితం ఏదో సాకుతో ఢిల్లీకి తీసుకొని వచ్చింది. అక్కడికి రాగానే మిగిలిన యిద్దరు ముద్దాయిలు రాంసింగ్, బనారసిదాస్‌లకు అప్పగించినది వారు ఢిల్లీలో కొన్నియిండ్లలో ఆమెను ఉంచి బలవంతంగా చెరిచారని ఆరోపించబడింది

నిన్న సరళ ముద్దాయిలు లేని సమయంలో తప్పించుకొని బయటపడి పోలీసులకు చెప్పినది

నావికా శిక్షణ

మద్రాసు, ఏప్రిల్ 2

వ్యాపార నౌకాశాఖ ప్రధానోద్యోగి మద్రాసులోని పాత హైకోర్టు బిల్డింగులలోని తన కార్యాలయంలో ఏప్రిల్ 8వ తేదీ ఉదయం 11 గంటలకు విశాఖపట్నంలోని మేఖల అనే శిక్షణ నౌకలో నావికా శిక్షణ నిమిత్తం అభ్యర్థులను ఎన్నిక చేస్తారు.

అభ్యర్థులు 18, 25 ఏళ్ళ లోపు వయస్సు గలవారై ఉండాలి 5 అడుగుల ఎత్తు 105 పౌన్లబరువు కలిగి వుండాలి, ఛాతీ ఊపిరి పీల్చినప్పుడు 92 అంగుళాలు, మామూలుగా ఉన్నప్పుడు 30 అంగుళాలు ఉండాలి. అభ్యర్థులు కనీసం నాల్గవ తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలి

మద్రాసు వెలుపలినుంచి వచ్చేఅభ్యర్థులు ఇంటర్వ్యూకు తమ స్వంతఖర్చుపై రావలసి ఉంటుంది ఎంచుకోబడిన అభ్యర్థులకు డెక్ రేటింగులుగాను ఇంజను రూము రేటింగులుగాను శిక్షణ యివ్వబడుతుంది శిక్షణ కాలంలో వసతి భోజన సౌకర్యాలు ఉచితంగా కల్పించబడతాయి అభ్యర్థులు శరీర దార్ఢ్యం కలవారై ఉండాలి. నౌకాయానానికి అలవాటుపడిన కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు, అందులోను కాయకష్టం చేయడానికి అలవాటుపడి ఇంగ్లీషులోగానిహిందీలోగానిప్రవేశం ఉన్న అభ్యర్థులకుప్రాధాన్యంయివ్వబడుతుందిలోగడఇంటర్వ్యూకుహాజరైతిరస్కరించబడిన అభ్యర్థులు ఇటీవలనే చదువు విరమించుకొని కాయకష్టానికి యింకా అలవాటుపడని అభ్యర్థులు తిరస్కరించబడతారు

అభ్యర్థులు ఇంటర్వ్యూసమయంలో తమ వయస్సుకు, అనుభవానికి సంబంధించిన సాక్ష్యాన్ని దాఖలుచేయాలి ఒక బాధ్యతగల వ్యక్తివద్దనుండి అనగా పార్లమెంటు సభ్యుడు, మాజిస్ట్రేటు, మునిసిపల్ కౌన్సిలర్, గెజిటెడ్ ఆఫీసరు, లేదాగ్రామ పంచాయితీ అధిపతి వద్దనుంచి అభ్యర్థి నడవడికకు సంబంధించిన ఒక ధృవపత్రాన్ని అభ్యర్థి క్రిందటిసారి చదివిన విద్యాసంస్థ అధిపతి వద్దనుంచి చదువుకు సంబంధించిన సర్టిఫికెటును దాఖలు చేయాలి. తన భారతీయ పౌరత్వం విషయమై ఒక వాగ్దానాన్ని దాఖలు చేయాలి పరిచయ పత్రాన్ని తెచ్చే అభ్యర్థులను నిరాకరించడం అవుతుంది.

ప్రత్యుత్తరం పొందగోరేఅభ్యర్థులు స్వంత చిరునామా వ్రాసి తపాలాబిళ్ళ అంటించిన కవరును జతచేసి పంపాలి.

జాతీయ క్రమశిక్షణ పథకం

క్రమేణా అన్నిరాష్ట్రాలకూ విస్తరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మూడు రాష్ట్రాలలో ప్రవేశ పెట్టబడిన జాతీయ క్రమశిక్షణ పథకం క్రమేణా దేశమంతటా విస్తరింపజేయబడుతుందని విద్యామంత్రి డా॥ కె ఎల్ శ్రీమాలి నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో ఈ పథకం చెప్పుకోదగ్గంతగా విస్తృతీకరించ బడుతుందని ఆయనన్నారు

1958-59లో ఈ పథకానికి రు 12 లక్షలు కేటాయించ బడినవి 1959-60 లో రు 20 లక్షల్ని ఆతరువాతి సంవత్సరం రు 26 లక్షల్ని కేటాయించాలని నిర్ణయించబడింది,

భారతదేశ తటస్థ విధానం

అమెరికాలోని పలువురు అవగాహన చేసుకొన్నారని డా॥ రాధాకృష్ణన్

శాన్ ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 2

భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ నేడిక్కడ ప్రపంచ వ్యవహారాల కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ ఏ కూటమితోనూ చేరరాదనే భారతదేశ విధానాన్ని అమెరికాలో చాల మంది అవగాహన చేసుకొన్నారన్నారు.

భారతదేశంలో జన్మించిన పౌరుల సమావేశంలో ముచ్చటిస్తున్న డా॥ రాధాకృష్ణన్ ఈ విధానం యొక్క ప్రాధాన్యమును అమెరికా నాయకులు గుర్తించారన్నారు వారు ఆసియాలో భారతదేశ ప్రముఖ పాత్రనుకూడ గుర్తించారు

భారతదేశంలో మేము ఎదుర్కొంటున్న యిబ్బందులనూ, మా సమస్యలనూకూడ అమెరికా రాజకీయ వేత్తలు గుర్తిస్తున్నారు

ఈ దేశంలో ఉన్నప్పుడు ఈ దేశానికి విశ్వాస పాత్రులైన పౌరులుగా వారు ఉండాలనీ, అయితే మాకు చాల సాగరిక దేశంనుండి వచ్చిన అంశాన్ని మరవరాదనీ డా॥ రాధాకృష్ణన్ సభికులకు ఉద్బోధించారు వారు అమెరికా, భారతదేశాల మధ్య స్నేహ సంబంధాల్ని పెంపొందించడానికి శక్తికొలదీ కృషిచేయాలి

శాశ్వత ప్రాతిపదికపై ప్రపంచ శాంతి పరిపోషణకు ఒకరి మతాన్ని మరొకరు అవగాహన చేసుకోవడం అవసరమని ఆయనన్నారు శాస్త్రీయ పురోగమనం అనేకసమస్యల్ని సృష్టించినదనీ వాటిని నిజాయితీతో, నిష్కలంకమైన మనస్సుతో ఎదుర్కోవాలనీ ఆయనన్నార

నేటిబంగారపురేటు

గుజ్జా బుచ్చయ్యగారి
వెంకటేశ్వరకమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం 4941

హైదరాబాదు, ఏప్రిల్ 2

120 - తేర్లు వల్లా ఒక్కంటికి

బొడ్డుమియ్యం	52-8-0	54-0-0
సెంబర్లు కొ॥	55-8-0	58-8-0
పాంబర్లు కొ॥	57-8-0	59-0-0
పాంబర్లు పా॥	66-0-0	71-0-0
మాకలు	38-0-0	40-0-0
వరంగల్ పాం॥ పా॥	72-0-0	76-0-0
కందులు పెద్దవి	45-0-0	47-0-0
కందులు చిన్నవి	38-0-0	42-0-0
మినుములు	52-0-0	52-9-0
పెసగలు	37-12-0	38-12-0
తెల్లం	32-0-0	40-0-0
పెసర్లు కొత్తవి	53-0-0	57-0-0
తెల్లకొన్నలు	33-0-0	38-0-0
పచ్చకొన్నలు	32-8-0	34-0-0
మిరపకాయలు	120-0-0	173-0-0
పసుపు	56-0-0	57-0-0
పుల్లిగడ్డ కొ॥	8-0-0	11-0-0
చింతపండు కొ॥	32-0-0	41-0-0
చింతపండు పా॥	20-0-0	25-0-0
నల్ల వులువలు		32-1-0
తెల్ల నువ్వులు	80-0-0	100-0-0
తోధన్ శక్కర	(సం॥18)	108-0-0
పెద్దకందిపప్పు	58-0-0	60-0-0
చిన్నకందిపప్పు	52-0-0	55-0-0
పెసరపప్పు		48-0-0
పెసరపప్పు	72-0-0	76-0-0
మినుపపప్పు	70-0-0	73-0-0
లంకపిండి	48-0-0	49-0-0
ఆముదాలు	60-4-0	61-10-0

12 తేర్ల మణుగు

అల్లం	3-0-0	3-4-0
యెల్లిగడ్డ	3-0-0	6-0-0
పల్కు నూనె		14-9-0
ఆలుగడ్డలు	3-2-0	3-6-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

రేడియో

హైదరాబాద్

శుక్రవారం ఏప్రిల్ 4

405 4 మీటర్లు (40 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 తె-వా, 7-15 ఎస్ భానుమతి 7-45 క వా, 8-00 ఆం వా, 8-15 హిం వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రాంతీయ సుగమసంగీత్ (రి) 9-00 ఆంగ్లంలో కార్యక్రమం 10-0' ప్రసార సమాప్తి

మ॥ 12-30 గీత్, భజన్ (రి), 12-50 మ వా, 1-00 స్త్రీ సంసార్ (హిందీ) 1-45 విరామ సంగీతం (రి) 1-50 తె వా, 2-00 సుగమసంగీతం (రి), 2-10 ఉ వా, 2-20 సుగమ్ సంగీత్ (రి), 2-30 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7-00 తె వా, 7-15 గ్రామసీమ, (స్త్రీలకు) 7-30 ఓలేటి వెంకటేశ్వర్లు (విజయవాడనుండి రికార్డు) 9 00 ఆం వా, 9-15 ఉ వా, 9-30 సుగమ్ సంగీత్ (రి), (మద్రాస్ నుండి రికార్డు) 9-50 గాంధీ చర్చ (హిందీ) 10-00 ఎం. జనార్దన్ సితార్, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం (ఎ-రి) 6-35 ప్రసారతరంగిణి 6-40 భక్తిరంజని (ఎ రి) 7-00 తె-వా, 7-15 బి హెచ్ కనకదుర్గాంబ వీణ 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 ఆకాశవాణి రికార్డులు 1-30 ఫిల్మ్‌గీతాలు (రి), 1 40 హిం- వా, 1-50 తె- వా, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, (స్త్రీలకు) 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఓలేటి వెంకటేశ్వర్లు 9-00 ఆం వా, 9-15 సుగమ్‌సంగీత్ 9-50 శుభదినము నాటిక 10-00 బి హెచ్. కనకదుర్గాంబ వీణ 10-30 ప్రసార సమాప్తి

కార్మిక రంగంలో సంక్షేమ సాధన

1957 వ సంవత్సరపు కార్మిక మంత్రిత్వశాఖ వార్షికనివేదికలో వెల్లడి అయిన అంశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

1952వ సంవత్సరపు గనుల చట్టం నిర్వహణలో ఆచరణరీత్యా ఎదురవుతున్న కొన్ని చిక్కులను తొలగించడానికి అచట్టాన్ని సవరించాలని ఒక కనిష్ఠ ప్రమాణాన్ని సమన్వయాన్ని సాధించడానికి వీలుగా 1941 వ సంవత్సరం గని కార్మికస్త్రీల ప్రసూతిసాకర్యాల చట్టాన్ని సవరించాలనీ నిర్మాణ పరిశ్రమలో పనిచేసే కార్మికులు మోటారు రవాణా కార్మికులఉద్యోగ పరిస్థితులను క్రమబద్ధం చేయడానికి ప్రత్యేకచట్టం రూపొందించాలనీ 1923 వ సంవత్సరపు కార్మికుల నష్టపరిహార చట్టానికి ప్రతిపాదించదలచిన సవరణలవల్ల పరిశ్రమపై పడగల అదనపు భారాన్ని మదింపు చేయడానికి ఒక అక్చుయేరియల్ కమిటీని నియమించాలనీ, ఇత్యాది కొన్ని ప్రతిపాదనలు కార్మిక ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖవారి పరిశీలనలో ఉన్నాయి 1957వ సంవత్సరపు కార్మిక ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖ వార్షిక నివేదికలో ఈవిషయం వెల్లడి చేయబడింది ఒక సంస్థను మూసివేయడంవల్ల గాని స్థలాంతరానికి బదిలీ చేయడంవల్లగాని పనిలోంచితొలగించబడిన కార్మికులకు నష్టపరిహారం యిస్తించేందుకు వీలుగా 1947 వ సంవత్సరపు పారిశ్రామిక వివాదాల చట్టం సమీక్షా కాలంలో సవరించబడింది పారిశ్రామిక వివాదాలను సత్వరమే పరిష్కరించడానికి వీలుగా 1957వ సంవత్సరపు పారిశ్రామిక వివాదాల (కేంద్ర) నిబంధనలు సవరించబడ్డాయి వేతనాల చెల్లింపు (సవరణ) చట్టం, పారిశ్రామిక వివాదాల (బ్యాంకింగుకంపెనీల) నిర్ణయాల సవరణచట్టం, కనిష్ఠవేతనాల (సవరణ) చట్టం, మొదలైన చట్టాలు సమీక్షా కాలంలో చేయబడ్డాయి. పారిశ్రామిక వివాదాల మూలంగా 1957 జనవరినుంచి అక్టోబరువరకు 54,53 214 మంది కార్మికులు ఒక రోజులో ఎంత పనిచేస్తారో అంతపని నష్టమైంది

సమీక్షా కాలంలో కేంద్ర ప్రభుత్వరంగానికి సంబంధించిన 42 పారిశ్రామిక వివాదాలను కేంద్ర ప్రభుత్వం పరిష్కారంనిమిత్తం న్యాయస్థానాలకు నివేదించింది

1957లో ఉద్యోగసాధక కేంద్రాల ద్వారా అంతకు పూర్వపు సంవత్సరములోకంటే ఎక్కువ మందికి ఉద్యోగాలు చూపించబడ్డాయి.

నమోదు అయిన నిరుద్యోగుల సంఖ్య 1956 డిసెంబరు మాసాంతంలో 7,58,503 నుంచి 1957 డిసెంబరు మాసాంతంలో 9,22,099 కి పెరిగింది

ద్వితీయ ప్రణాళికకింద అదనంగా ప్రారంభించదలచిన 128 ఉద్యోగ సాధక కేంద్రాలలో 70 కేంద్రాలను ప్రారంభించడానికి అనుమతిమంజూరు చేయడం అయింది 1957 డిసెంబరు మాసాంతంనాటికి దేశంలో మొత్తం 176 ఉద్యోగ సాధక కేంద్రాలు పని చేస్తున్నాయి.

బొగ్గుగనుల కార్మిక సంక్షేమ నిధి కార్యక్రమాలాలువిస్తృతపరచబడ్డాయి ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం, సమీక్షాకాలంలో యు పి లోని అలహాబాదు, వారణాసి, కాంపూర్, కల్యాణపూర్‌లకు, మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌కు, రాజస్థాన్‌లోని బీకానీర్‌కు, బీహార్‌లోని పాట్నా, కాటిహార్, మాంఘిర్, సమస్తిపూర్‌లకు విస్తరింపచేయబడింది

1957 సంవత్సరాంతం నాటికి 58 కేంద్రాలలో సుమారు 12లక్షల మంది ఫ్యాక్టరీ ఉద్యోగులకు ఈపథకంవర్తింపచేయబడింది ద్వితీయ ప్రణాళిక కాలములో సుమారు 77 లక్షల మందికి ఈ పథకం విస్తరింప చేయబడగలదని భావించబడుతోంది

1952 నవంబరులో ప్రవేశపెట్టబడిన ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు పథకం 1957 సంవత్సరాంతంనాటికి సుమారు 29లక్షలకార్మికులుపనిచేసే 5,866 ఫ్యాక్టరీలకు సంస్థలకు వర్తింపచేయ బడింది బొగ్గుగనుల ప్రావిడెంటుఫండు పథకములో 1957 ఏప్రిల్ నుంచి నవంబరు వరకు 50,215 మంది ఉద్యోగులు కొత్తసభ్యులుగా చేరారు.

చెన్నూరు విద్యుచ్ఛక్తి

సిర్‌పూర్, ఏప్రిల్ 2

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి తె వి నరసింగరావు మార్చి 29వ తేదీన చెన్నూరులో విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం చేశారు ఆరోజు అస్పృశ్యతానివారణ ఉద్యమ సందర్భంగా ఒక బహిరంగసభ జరిగినది అందు జి వెంకటస్వామి ఎం ఎల్ ఎ ప్రసంగించారు.

పట్టుదల, దైవచింతన లేని జీవితాలు

నాయకత్వానికి అనర్హమని, పరిపూర్ణతా సాధనకు దేశోద్ధారకుని జీవితం ఆదర్శయుతమని జోహార్లు

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆంధ్ర పత్రిక స్థాపకులగు దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి 20 వ జయంతి రాష్ట్ర శాసన సభాస్పీకర్ ఎ కాశేశ్వరరావుగారి అధ్యక్షతన వివిధసాహితీసంస్థల ఆధ్వర్యాన నిన్న జరుపబడినది

సరోజినీనాయుడు హాలు రామ్‌కోట్‌లో శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారి ప్రార్థనతో ప్రారంభమైన ఈ సభలో పద్మశ్రీ మాడపాటిహనుమంతరావు గారు ప్రసంగిస్తూ నాగేశ్వరరావుగారు సాహిత్యరాజకీయాది అన్ని రంగములలో ఆకాలపువారిలో మిన్న అయినవారని అజ్ఞానాంధకారమును బాపి ఆంధ్రుల అభివృద్ధికయి ఆంధ్ర పత్రికను ప్రసాదించివారని వారి ఉదారతను, దానశీలతను ప్రశంసించారు ఆంధ్ర పత్రిక పంతులుగారి యశశ్చంద్రికల శాశ్వతం చేయుగాక అని ఆకాంక్షించారు

జస్టిస్ పి సూర్యనారాయణరాజుగారు నాగేశ్వరరావుగారితో తమకుగల పరిచయాన్ని వారు తమకు ఏ విధంగా న్యాయవాద వృత్తి అవలంబించిన తొలి రోజుల్లో సహాయపడినది వివరించారు పంతులుగారినుండి సహాయం పొందని పేద విద్యార్థులు పండితులు కవులు ఆకాలంలో లేరనిఅంటే అతిశయోక్తి కాదన్నారు వ్యాపార నిర్వహణలో దిట్టఅని ప్రశంసించారు

ప్లానింగ్ అభివృద్ధి శాఖల మంత్రి వి. బి రాజు గారు మాట్లాడుతూ పంతులుగారు ఏ ఆశయాల సాధనకు కృషి చేశారో వాటినిపూర్తిచేయుటకు ఈ తరంవారు పూనుకోవాలన్నారు సహకారమంత్రి మెహిదీనవాజ్ జంగ్ గూడా ఈ సభలో మాట్లాడారు

ఆర్ బి. రామకృష్ణ రాజుగారు నిద్రాణమైఉన్న ఆంధ్ర ప్రజను జాగరితం చేసి వారిలో ఆంధ్రత్వమును ఉద్దీపింపచేసి ఆంధ్ర రాష్ట్రం విశాలాంధ్ర స్థాపనకు ఏ విధంగా నాగేశ్వర రావుగారు దోహదం చేశారో వివరించారు డాక్టర్ దివాకర్ల వేంకటావధానిగారు పండితారాధ్యుల చరిత్ర బసవ పురాణం లాంటి శైవమత గ్రంథాల ప్రచురించి భగవద్గీతకు చక్కని వ్యాఖ్యానం వ్రాసి తమ మత ఆధ్యాత్మిక విద్యాభిరుచులకు రూపురేఖలు ఇచ్చారని ఆంధ్ర గ్రంథమాల ద్వారాను, ఆంధ్ర పత్రిక ద్వారాను సాహితీ రంగంలో అమూల్యమైన సేవ చేశారని వాక్రుచ్చారు. ఖండవల్లి లక్ష్మీరంజనం గారు పంతులుగారిలో అన్ని ఉత్తమ గుణాలుమూర్తీభవించాయనిఅన్నారు కురుగంటి సీతారామయ్య గారు ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు, పంతులుగారితో తమకు గల పరిచయాన్ని వివరించారు.

డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి గారు ప్రసంగిస్తూ పంతులుగారు అన్నిరంగాలతో సంబంధాన్ని కలిగి ఉన్నారని రాజకీయ నాయకులకువలె దారిద్ర్యం పీడని వెన్నాడలేదని మంచి వ్యాపారదక్షులని ఈ కాలములో అట్టి నాయకులు మనకు లేకపోవడం దురదృష్టకరమన్నారు.

దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు పూర్వకాలంలో సంఘ సంస్కరణరంగంలోకాని, రాజకీయాలలో గాని ఏ రంగములో చూచినా నాయకులలో దృఢమైన పట్టుదల, పరిపూర్ణత్వము గోచరించేదని దానికికారణం వారిలో గల ఆస్థిత్వ భావం దైవభీతి అని అభిప్రాయపడినారు నేటి నాయకులలో పట్టుదల గుణశీలాదుల కొరత ఉండబట్టే అవిధంగాప్రజాబాహుళ్యాన్ని చూరగొన గలుగడం లేదని రాణించడం లేదని మనిషి పరిపూర్ణత్వం అన్ని రంగాలలో పురోగమించ గలుగడంలోనే ఉంటుందని అన్నారు ఈ కాలంవారు నాగేశ్వరరావు పంతులుగారి లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని తమ జీవితాల తీర్చిదిద్దుకొనాలని సలహాఇచ్చారు

ఇంకా కుమారి జి లలిత మాట్లాడిన తర్వాత శ్రీ దాశరథి నాగేశ్వరరావు గారిని గూర్చి తాము వ్రాసిన కవితను వినిపించారు సభాధ్యక్షులు కాశేశ్వరరావు గారి అంత్యోపన్యాసముతో సభా కార్యక్రమం ముగిసినది

ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి దేవులపల్లి రామానుజరావుగారు ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేసిన మహా వ్యక్తి శ్రీ పంతులుగారని వారికీర్తి చిరస్థాపించిన సంస్థలు చిరస్థాయి చేస్తున్నాయన్నారు సభకుఅధ్యక్షతవహించిన కాశేశ్వరరావు పంతులుగారికి ఉపన్యాసకులకు తదితరులకు తమ అభివందనముల అందచేశారు

(మా వి)

పశ్చిమ జర్మనీలో ప్రత్యక్ష శిక్షణ

భారతీయులకు స్కాలరుషిప్పులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

పశ్చిమ జర్మనీలో భారత పౌరులకు సాంకేతిక విషయాలలో ప్రత్యక్ష శిక్షణ పొందడానికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం అనేక స్కాలరు షిప్పులివ్వనున్నదనీ అందులో 41 స్కాలరు షిప్పులను మాత్రం యిప్పుడువినియోగించదల్చామనీ భారత ప్రభుత్వవిద్యా వైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటన చేసింది ఆ ప్రకటనలో ఇంకా ఇలా వుంది.

ప్రభుత్వశాఖలు పరిశ్రమల సంస్థలలోని సాంకేతిక సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ యివ్వడానికి యీ అవకాశం వినియోగించబడుతుంది దృక్‌శాస్త్ర పరికరాలు, కలప, బొగ్గు, నీమెంటు, విద్యుచ్ఛక్తి పరిశ్రమలలో అభ్యర్థులకు ప్రత్యక్ష శిక్షణయివ్వబడుతుంది

ఈ స్కాలరు షిప్పులకు అభ్యర్థులు మెట్రిక్యులేషన్ వరకైనా సాధారణ విద్యను కలిగివుండి, కనీసం 7 సంవత్సరాల ప్రత్యక్ష అనుభవం వృత్తిశిక్షణ సర్టిఫికెటు 5 సంవత్సరాలు ప్రత్యక్ష అనుభవం లేక ఇంజనీరింగులేక టెక్నాలజీలో డిగ్రీగాని డిప్లొమాగాని కలిగి వుండి ప్రభుత్వ శాఖలలోగాని పారిశ్రామిక సంస్థలోగాని అర్ధ ప్రభుత్వ సంస్థలోగాని విద్యా సంస్థలలోగాని, రెండు సంవత్సరాల ప్రత్యక్ష అనుభవంగాని వుండాలి జర్మన్ భాషలో వ్యవహారజ్ఞానం వుండాలి అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాలలోపు వుండాలి. అభ్యర్థులు వారి యజమానులద్వారా పంపబడాలి. శిక్షణ ముగించుకున్న తర్వాత అభ్యర్థి ఏ రంగంలో శిక్షణ పొందితే ఆ రంగములో ఉద్యోగం యిస్తామని యజమానులు తెలియజేయాలి స్కాలరుషిప్పు విలువ నెలకు 250 నుంచి 300 జర్మన్ మార్కులు. జర్మనీనుంచిభారత దేశానికి తిరుగు ప్రయాణపు చార్జీలు మాత్రం యివ్వబడతాయి శిక్షణ కోసం పశ్చిమ జర్మనీకి వెళ్ళడానికి ప్రయాణపు ఖర్చులు అభ్యర్థినిఅభ్యర్థిని పంపుతున్న సంస్థగాని భరించాలి.

దరఖాస్తు ఫారాలకు యితర వివరాలకు భారత ప్రభుత్వ విద్యావైజ్ఞానిక పరిశోధనల మంత్రిత్వశాఖ, స్కాలరుషిప్పుల విభాగం న్యూఢిల్లీకి వ్రాయాలి

దరఖాస్తులు అభ్యర్థులు పనిచేస్తున్న సంస్థలు లేక శాఖల అధిపతుల ద్వారా 1958 మే 9వ తేదీలోగా విద్యామంత్రిత్వశాఖకు పంపాలి విదేశాలలోని అభ్యర్థులకు దరఖాస్తుల గడువు తేదీ మరొక 15 రోజులు పొడిగించబడింది

మార్కెటింగ్ సెక్రటరీలకు శిక్షణ కేంద్రం

కేంద్ర స్కీమును అనుసరించి ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 2

భారత ప్రభుత్వపు స్కీము ప్రకారము మార్కెటింగ్ సెక్రెటరీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చుటకు ఒక కేంద్రం నిన్న ఇక్కడ తెరవబడినది

ఇట్టి కేంద్రం బొంబాయి రాష్ట్రంలోని సాంగ్లీలో ఒకటి ఏర్పరచబడినది.

హైదరాబాద్ కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయమంత్రి పి తిమ్మారెడ్డిగారు ప్రారంభిస్తూ రైతుల ఉత్పత్తి సంరక్షణకు వారికి సరియైనంతగా లాభాలు వచ్చునటుల మార్కెటింగ్ వ్యవస్థ రూపొందింపబడవలసి ఉన్నదన్నారు ఇట్టి మార్కెట్లు ఉత్పత్తిదార్లు విక్రయించేవారు వినిమయదార్ల మధ్య మంచి సంబంధాల ఏర్పరచగలవని ఆశించారు.

తృతీయ రక్షణ విజ్ఞాన మహాసభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ప్రధాన మంత్రి ఏప్రిల్ 9వ తేదీన తృతీయ రక్షణ విజ్ఞాన మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు దేశంలోని విశ్వవిద్యాలయాలు, జాతీయ ప్రయోగశాలలు, పరిశోధనా సంస్థలకు చెందిన 180 మందికి పైగా వైజ్ఞానికులు ఈసమావేశానికి హాజరౌతారు

రష్యా నిర్ణయం

యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ఆహ్వానం

కైరో, ఏప్రిల్ 2

అణ్వాయుధప్రయోగాల విరమించుమని సోవియట్ యూనియన్ చేసిన నిర్ణయాన్ని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం ఆహ్వానించినది సోవియట్ నిర్ణయం బాండుంగ్ మహాసభ తీర్మానాలకు అనుగుణంగా ఉన్నదని తెలుపబడినది

కోరం లేక మైసూరు శాసనసభ వాయిదా

బడ్జెట్ సమావేశం ప్రారంభోత్సవంనాడే

బెంగుళూరు, ఏప్రిల్ 2

మైసూరు శాసనసభ బడ్జెటు సమావేశం ప్రారంభమైన మొదటి రోజునే తగిన కోరం లేనందున స్పీకర్ శ్రీ ఎస్ ఆర్. కాంతిశాసనసభనువాయిదా వేయాలని వచ్చింది

నిన్న సాయంత్రం ఆరు గంటలైనప్పుడు చూస్తే శాసనసభలోనికమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం సి నరసింహన్ మాత్రమే మాట్లాడడానికి లేచాడు మరో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ వెంకటగౌడ కోరం లేదని స్పీకరుకు సూచించారు. అప్పుడు లెక్క పెడితే 19మంది మాత్రమే ఉన్నారు కోరం సరిపోవాలంటే 21 మందైనాఉండాలి స్పీకర్ శాసనసభను వాయిదా వేస్తూ ప్రకటించారు.

నేటి రాత్రి

కృష్ణా టాకీస్-హైదరాబాద్
శ్రీనేషనల్ ఆర్టు పిక్చర్స్
విడుదల.
(Cima)

నేటి రాత్రి
చంఘిజ్ ఖాన్
తా: ప్రేమ్‌నాథ్,
బినారాయ్.
విజయలక్ష్మీటాకీస్
అమీర్‌పేట.
CIMA)

నాణ్యమైన నాల్గవ సంయుక్తపార్టు
గేవాకలర్ దృశ్యములతో, అనేక ట్రిక్ సీనులతో,
మనోరంజకముగా తయారైన గొప్ప భక్తి దాయకమైనచిత్రం
బసంత్ పిక్చర్సు వారి
శ్రీరామభక్త హనుమాన్
(తెలుగు)

రెండు థియేటరులలోను అన్ని ఆటలకు హాజరగు ప్రేక్షకులకు "పంచముఖ హనుమాన్" ప్రసాదము పంచిపెట్టబడును

దీపక్ మహల్
హైదరాబాద్.
చిత్రి
సికింద్రాబాద్.
మార్కండేయ
వరంగల్.
(సంపూర్ణ రామాయణము యొక్క 14 రీల్ గేవాకలర్‌లో చూపబడుచున్నది)

రేపు 3 ఆటలు 3-0, 6-30 మరియు 9-30 గం॥
(పూర్ణా వారి విడుదల)

రేపు మ॥ 12-30 నుండి గొప్ప విడుదల
రేడియన్ టి ముమీస్ వారి
'తీస్రీ గల్లి'
తారలు:- శ్యాము, అభి, లీలామిశ్ర, గోప్, ప్రేమ్‌అదిబ్.
ప్యాలెస్ & మినర్వా
హైద్రాబాద్. సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు 12-30, 3-30, 6-30, 9-30
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు 3-30, 6-30, 9-30
(Trupix) శ్యామసుందర్ పిక్చర్స్ రిలీజ్

4. వారము
నరసు స్టూడియోస్ మద్రాసు
సితారోంసే ఆగే
తారాగణం :- వైజయంతిమాల, అశోక్‌కుమార్, జానీవాకర్, రాజసులోచన,
దర్శకత్వం - సత్యన్ బోస్, సంగీతం: ఎస్. డి. బర్మన్.
జముఖుద్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.
ఆటల సమయములు :- 6-30, 9-30 గం॥
(Trupix) ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
ఇంపైన సంగీతము, వినోదమునకు, ఉత్తమ చిత్రము.

సిప్పి ఫిల్మ్స్ (ప్రయివేట్ లిమిటెడ్) సమర్పించు
'లైట్ హౌస్'
తా॥ అశోక్‌కుమార్, నూతన్, నిగార్, జానీవాకర్, శీలావాశ్.
దర్శకత్వం,- జి, పి సిప్పి. సంగీతం- ఎస్. దత్తా
అశోక్ హైద్రాబాద్ లిబర్టి హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
[Trupix] విజయ విడుదల

న్యాయము కొఱకు దేవతలు సయిదము పోరాటము జరిపిరి.
ఉత్తమ పౌరాణిక భక్తిరస గాథ
త్వరలో వెండితెర నలంకరించుచున్నది
రవికళచిత్ర సమర్పించు
"రామాంజనేయ యుద్ధం"
[హిందీ]
నటీనటులు నిరూపరాయ్, మన్‌హర్ దేశాయ్, ప్రేమ్‌అదిబ్, దురాఖోటె, లీలావాశ్ & శుజబాల్.
సంగీతం & దర్శకత్వం: ఎస్. ఎన్. త్రిపాఠి
తదుపరి మార్పు.
కృష్ణా హైద్రాబాద్. & రాజేశ్వర్ సికింద్రాబాద్.
(Trupix) లక్ష్మి ఫిల్మ్స్ విడుదల.

ఢిల్లీలో తులం బంగారం రెండున్నర రూపాయలు

దిగువ పేర్కొనబడిన సర్టిఫికెట్లు అవసరాలని నిరూపింపగలవారికు. 15000 బహుమాన మివ్వగలవారము.

చౌదరీ విద్యారతన్ (మున్సిపల్ కౌన్సిలర్) మీరు పంపిన 15 తులాల అమెరికన్ బంగారపు పార్సిల్ తీసుకొని మిక్కిలి సంతోషించాను నిజమైన బంగారానికీ దీనికీ ఏమీతేడాలేదు ఈబంగారాన్ని ప్రవేశపెట్టి బంగారానికి గల డిమాండును భర్తీచేశారు నాస్నేహితునికై మరో 15 తులాలు పంపండి

గీటురాయిమీద గీచినా యీ బంగారం సహజ బంగారంవలె కాంతి తెలుపుతుంది గొలుసులు చేయించుకోవచ్చు, పళ్లెరాలుగా చేయించవచ్చు అన్నిరకాల ఆభరణాలకూ అవసరం ఎంత లెలివైన వ్యాపారిఅయినా అసలుబంగారానికీ దీనికీ తేడా కనుగొనజాలడు

ప్రచారానికి తేవడానికై తులంఖరీదు రు 2-50 ఉంచాము పోస్టేజి అదనం 8 తులాలు రు 7, ఆరు తులాలు రు 13, 15 తులాలు రు 30 చెల్లించును

అంగీకారం కాకపోతే ముదరా గ్యారంటీ
నోట్: చిరునామా విడి ఇంగ్లీషు అక్షరాల్లో వ్రాయండి
American Novelty Store (G P. H)
Faridabad (Near Delhi)

క్విన్స్ బామ్
తలనొప్పులు, కీళ్ళనొప్పులు, వాతపు నొప్పులు, గుండెజలుబు మొదలగు బాధలను వెంటనే నివారించును
జెర్మ్‌స్కట్టర్
చీడ, తామర, గజ్జి, మొదలగు చర్మవ్యాధులకు
స్టాకిస్టులు - (1) పూరణ్ చంద్ రణ్‌ఛోడ్‌దాస్ అండ్ సన్స్,
హైద్రాబాద్

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండరు నోటీసు

దిగువ నుదాహరించిన పనులు నిర్వహించుటకుగాను సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషను, చీఫ్ ఇంజనీరు లోకల్ అడ్మినిస్ట్రేషను & పబ్లిక్ హెల్తు, సిటీ ఇంప్రూమెంట్ బోర్డు మరియు డిస్ట్రిక్టు వాటర్ వర్క్సు హైదరాబాద్ కార్యాలయములలో రిజిష్టరు చేయబడిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి

పని వివరములు	పరిమాణము	కోరబడిన డిపాజిట్ పైకము	పూర్తి చేయుటకు గడువు
సెక్షను- 1 మహాత్మాగాంధీ రోడ్ జంక్షన్‌నుండి యమ్ సి ఇంపైర్ రోడ్ జంక్షన్ వరకు ప్రదేశమునకు కంకర సప్లయిచేసి కుప్పపోయుట మారేడ్‌పల్లి క్వారీ నుండి సీసముతోసహా	25500 CFT	రు 60/- 1½ మాసములు
సెక్షను- 2 యమ్ సి ఇంపైర్ రోడ్ జంక్షన్ నుండి లేగంపేట పోలీసు లైన్సు వరకు ప్రదేశమునకు కంకర సప్లయిచేసి కుప్పపోయుటకు మారేడ్ పల్లి క్వారీనుండి సీసముతో సహా	23120 CFT	రు 64/- 1½ మాసములు
సెక్షన్-3 మహాత్మాగాంధీ రోడ్ జంక్షన్‌నుండి కింగ్స్‌వే జంక్షనువరకు మారేడుపల్లి క్వారీనుండి ప్రదేశమునకు కంకర సప్లయిచేసి కుప్పపోయుట	35725 CFT	రు 70/- 1½ మాసములు

గమనిక 1 డబ్బు చెల్లించిన టెండరు ఫారములు ఈ కార్యాలయము నుండి పొందవచ్చును

2 టెండర్లు సిటీ ఇంజనీర్ కార్యాలయమునకు 1958 ఏప్రిల్ 10 తేదీ సా॥ 1-00 గం॥ వరకు అందజేయవలెను. అదే రోజు టెండర్లు తెరువబడును

కమీషనర్ తరఫున
సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

రేపు 3-30 నుండి రమ్యమైన విడుదల.

కుటుంబములకు భక్తి ముక్తినిచ్చు మహాత్తర కథావస్తువు.

రత్నదీప్ పిక్చర్స్ వారి

సాక్షిగోపాల్

బా॥ భారత్‌భూషణ్ - మిస్ నందా - మదన్‌పురి - అచల -

సంగీతము.- చిత్రగుప్త. లిరిక్స్.- భారత్‌వ్యాస్.
దర్శకత్వం:- బాలచంద్రగుప్త అండ్ రమనిక్ వైద్య

రాయల్ & లిబర్టి
హైదరాబాద్ హైదరాబాద్.
మరియు ముక్రం - జాల్నా. నవయుగ్ - లాతూర్

శ్రీ సినికార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

నేటిరాత్రి 4 వ సంయుక్త వారము. నేటిరాత్రి

ఏ వి. ఎం. వారి

* భూకైలాస్

ఎన్. టి. రామారావు, జమున. నాగేశ్వరరావు,
ఎస్. వి రంగారావు, కమలాలక్ష్మణ్, హెలెన్, గోపీకృష్ణ

కమల్ హైదరాబాదు.
అలంకార్ సికింద్రాబాదు.

ఆటల సమయములు: 6-0, 9-30 గం॥

లక్ష్మి వరంగల్.

(Trupix) కర్నాటక్ విడుదల.

Edited Printed Published by N Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad-

గ్రామ వార్తలు

గోదావరి ప్రాజెక్టు మహాసభ

కరీంనగర్, ఏప్రిల్ 2

కరీంనగరము జిల్లా ప్రధానంగా వ్యవసాయముపై ఆధారపడినదైనప్పటికి ఇంతవరకు ఏవొక పెద్ద ప్రాజెక్టు నిర్మించబడలేదు గోదావరివంటి జీవనది మన జిల్లానుండి ప్రవహించుచున్న దాని అనుభవము లేకుండబోతుంది. దేశము సస్యశ్యామలము ఆహారసమృద్ధము కావలెనంటె మనకున్న జలాశయములు ముఖ్యముగా గోదావరి లాంటి జీవనదుల సంపూర్ణ ఉపయోగము, ఎన్నికష్టములైన భరించి తెచ్చుకోవలసియుంది

ప్రజాస్వామిక ప్రభుత్వములో ప్రజల ప్రాథమిక అవసరములు గుర్తింపబడుట తప్పదు. ప్రభుత్వము ద్వారా ఈ ద్వితీయ ప్రణాళిక కాలములోనే గోదావరి ప్రాజెక్టు నిర్మాణము చేర్పుటకు సంసిద్ధమొనర్చి కృషి చేయుట అత్యంతావశ్యకము ఏతత్కార్య నిర్వహణమునకై ప్రాథమిక చర్యగా తేది 6-4-1958 నాడు 4గం॥ కు జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో సమావేశము జరుపబడగలదు

వీరాంజనేయ జయంతి

భువనగిరి, ఏప్రిల్ 2

భువనగిరి గ్రామమునకు గిరికి దక్షిణవైపున చాల కాలమునుండి భక్తప్రియుల భక్తియనే సాగర సహాయముతోరి శ్రీ భక్త వీరాంజనేయ నామమున తేజరిల్లుచున్న శ్రీ వారి ఉత్సవము స్వస్తిశ్రీ విలంబినామ సంవత్సర చైత్రశుద్ధపౌర్ణమి ది 4-4-58 శుక్రవారము రోజున జరుగ గలదు

హరిజనుని దుర్మరణం

నిజామాబాద్, ఏప్రిల్ 2

బాలకొండ సమీపంలో సైకిలుపై వెళ్ళుచున్న ఒక హరిజనునికి తీవ్రవేగముతో వెళ్ళుచున్న లారీతగిలి మార్చి 29 వ తేదీన చనిపోయినాడు లారీ డ్రైవరు లారీని ఆపకుండా నడుపుకొని పోయినాడు పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు

వాల్మీకి జయంతి

పామర్రు, ఏప్రిల్ 2

28వ తేదీన సాయంకాలము 5 గంటలకు బోర్డు ఎలిమెంటరీ స్కూలులో లలితకళాసమితి ఆధ్వర్యమున వాల్మీకి మహర్షి జన్మదినోత్సవము జరిగింది సభకు శ్రీ మిక్కిలినేని సుబ్బారావు గారధ్యక్షత వహించారు శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరావుగారును, శ్రీ గంధం ఆశీర్వాదంగారును వాల్మీకి చేసిన భాషాసేవను కొనియాడారు శ్రీ దుర్గామల్లికార్జున రావుగారభివందనము లర్పించారు

15 వ (సోలో) వారం

ఎ. వి. ఎమ్. వారి

'భాభి'

(హిందీ)

నేడే చూడండి.

ప్రభాత్ - హైదరాబాద్

నేడు రెండు ఆటలు
గం॥ 6-30-9-30
మరియు
లక్ష్మీటాకీస్ - నాందేడ్
14 వ వారం.
చంద్రకాంత్ - రాయ్‌చూర్
7 వ వారం.
మోహన్ - ఔరంగాబాద్
3 వ వారం.
కర్నాటక విడుదల.

(Trupix)

మంచిర్యాలలో ఘానీ సప్తాహం

మంచిర్యాల, ఏప్రిల్ 2

మంచిర్యాలలో ఘానీ సప్తాహము బ్రహ్మాండముగా జరుపబడినది ది 16-3-58 వ తేదీ సప్తాహము ఉద్దేశాలను గురించి ఊరేగింపు జరుపబడినది ఆ ఊరేగింపులో దాదాపు వందమంది గానుగ పరిశ్రమకు చెందినవారును, పురప్రముఖులు శ్రీ యం అర్జున్‌రావు పురపాలక సంఘాధ్యక్షులు, యస్ ఎల్ శాంతం ఉపాధ్యక్షులు, గొంతారాములు, కె వి రమణయ్య, బద్రీనారాయణ్ శర్మ, వెంకటరావు మునిసిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు ఆ సాయంత్రము 5-30 గం॥ గో సేవామండలిలో సమావేశము జరుపబడింది అందులో విలేజ్ అయిల్ ఇన్‌డస్ట్రీస్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి సాంబశివరావుగారు ఘానీ సప్తాహము యొక్క ముఖ్య ఉద్దేశముల గురించి, గానుగ మూసెల ఉపయోగమును గురించి, నిరుద్యోగ నివారణోపాయమునకు గానుగ పరిశ్రమ ఎట్లు తోడ్పడుచున్నది మొదలగు విషయములగూర్చి ఉపన్యసించిరి ఊరేగింపులో పాల్గొన్న పుర ప్రముఖులకు గానుగల అవశ్యకత, గానుగ సహకార సంఘముల ఉపయోగము, ఖాదీ కుటీర పరిశ్రమల కమీషన్ గ్రామములలోగల గానుగనూనె పరిశ్రమను ఏవిధముగా పునరుద్ధరించుచున్నదీ వివరించిరి తేలీ సహకార సంఘములకు భారతప్రభుత్వ మిస్తున్న ప్రోత్సాహము, దానివలన సంఘములకు కలుగు లాభములను విశదీకరించిన తరువాత సమావేశము ముగించబడినది

అంబర్ చర్ఖా మహిళా పారిశ్రామికుల కార్యక్రమము

హన్మకొండ, ఏప్రిల్ 2

ఇటీవల వందమంది అంబర్ చరఖా పారిశ్రామికులు శ్రీమతి దుర్గాల నర్సమ్మగారి అధ్యక్షతన శ్రీ మతి అంబటి ఇద్దమ్మగారి గృహమున సమావేశమై ఈ దిగువ నుదాహరింపబడిన కార్యవర్గమును ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు

అధ్యక్షురాలు శ్రీమతి పి వజ్రమ్మ ఉపాధ్యక్షురాలు కె సత్యలక్ష్మి కార్యదర్శి వి మురళీభాయి, సహాయ కార్యదర్శి రుక్సాఖాతూన్, కోశాధిపతి పి. యశోద, కార్యనిర్వాహక సభ్యురాలు రాజకుమారి

ఇంకను 5 గురు సలహా సభ్యురాండ్రు ఎన్నుకోబడినారు.

భద్రాచలంలో అస్పృశ్యతా నివారణ ప్రచారం

భద్రాచలం, ఏప్రిల్ 2

శ్రీ భద్రాచల శ్రీ రామ కళ్యాణ మహోత్సవ సందర్భములో, ఖమ్మం జిల్లా దళిత జాతీయ, అస్పృశ్యతాని వారణ ప్రచారం భద్రాచలం యాత్రలో మార్చి 28-29-30 మూడు రోజుల బహుజయకరముగా ఊరేగింపులతో జరిగినది.

హైద్రాబాద్ నగర మునిసిపల్ మెజిస్ట్రేట్

హైద్రాబాద్, ఏప్రిల్ 2

మూడవ డివిజన్ ఫస్టు అడిషనల్ సిటీ మెజిస్ట్రేటు నిన్న మునిసిపల్ మెజిస్ట్రేటుగా భార్జి తీసుకొన్నారు

లేఖనాళి

రేడియోలో శ్రీ విశ్వనాథవారి ప్రసంగం

ఆర్యా,

శ్రీరామనవమినాడు హైదరాబాదు రేడియో కేంద్రములో రంగస్థలముమీద జరిగిన "వాసంతిక" కవి సమ్మేళనమును ప్రత్యక్షముగాదర్శించు అవకాశము కలిగినది అంత మంచి కార్యక్రమమును ఏర్పాటు చేసినందులకు రేడియో నిర్వాహకులకు ధన్యవాదములు

కాని ఆ కార్యక్రమములో జరిగిన ఒక విషయము మాత్రము మాతో పాటు అనేకమంది ప్రేక్షకులకుచాలా అవమానముగాను, తలవంపుగాను తోచినది ఆ విషయమును తప్పనిసరై అందరి దృష్టికి తీసికొని వచ్చుచున్నందుకు మన్నింతురు గాక!

పై చెప్పిన కవి సమ్మేళనములో శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణగారు తాము చదవవలసిన కవితకు భూమిక అల్లుచూ ఇష్టము వచ్చినట్లు ఉపన్యసించారు అందులో తమకు ముందు కవిత్వము చదివినవారినేగాక ఈమధ్య విజయవాడలో "ఉపేక్షిత పాత్రలను" గురించి జరిగినసభ, దాని నిర్వాహకులనుకూడ ఈసడిస్తూ చులకనగా మాట్లాడిరి, మాండవి "వాసంతిక పుష్పమును" ఎదురు రొమ్మున ధరించినదను విషయమును చెప్పుచూ ఇప్పటిస్త్రీలు ... ఇక్కడ "బల్బును" పెట్టుచున్నారు గదండి"అంటూ అభినయముద్వారా నిండుసభలో -మహిళల ఎదుటనే- ఎదురొమ్మున చెయి పెట్టి మరీచూపించినారు. ఆ సాహితీ సభలో- సభా గౌరవ మర్యాదలను కూడా పాటించక మాట్లాడుటపై మానిరసన తెలియజేయకుండా ఉండలేకపోతున్నాము

అసలు వ్రాసితెచ్చిన కవితను వదలి రేడియోలో అనధికారముగా ఉపన్యసించుట క్రమమేనా? ఆ ఉపన్యాసములోకూడా ఇతరులను కించపరచుతూ మాట్లాడుట ఉచితమేనా?

ఇందలి విషయములను సహృదయతతో ఆలోచించి రేడియో అధికారులు, పాఠకులు తగునిర్ణయము చేయగలరని ఆశిస్తున్నాము

భవదీయులు,

6-2-959 ఖైరతాబాద్ హైద్రాబాదు-4 ది. 1-4-58 | అట్లూరి రామారావు, అడుసుమిల్లి కృష్ణమూర్తి, కొసొళాగ్య రావు, గిడుగు వేంకటరామమూర్తి, అతమో భాస్కరశర్మ

మద్దూరి అన్నపూర్ణయ్యగారి జయంతి

పామర్రు, ఏప్రిల్ 2

ఇటీవల శ్రీ భారత సమితి ఆధ్వర్యమున మద్దూరి అన్నపూర్ణయ్యగారి 59వ జన్మదినోత్సవము జరిగింది సభకు శ్రీ చాగంటి శరభ ప్రాశ్యంగారధ్యక్షత వహించారు. శ్రీ యుతులు కోగంటి దుర్గామల్లికార్జునరావు, టి వీరాంజనేయులు, తుర్లపాటి తిరుమలరావుగార్లు అన్నపూర్ణయ్యగారి జీవిత విశేషములను గురించి మాటలాడారు

టెండరు

దిగువ పనులకి టెండర్లు తీసుకునే తేది 12-4-58 వరకూ పొడిగించబడింది -

	బయానా సొమ్ము రూ
1 చెయిన్ 142 01 నుంచి 145 01 వరకూ స్కోరింగు స్లూయిజ్‌ల నిర్మాణం.	7,500
2 చెయిన్ 187 00 నుంచి 142 01 వరకూ రెగ్యులేటర్ వెంట్ల నిర్మాణం	5,000
3 చెయిన్ 134 నుంచి 137 99 వరకూ కాంపోజిట్ ఆనకట్ట నిర్మాణం	3 000

కంట్రాక్టు లంప్సం (ఒప్పందం కె 1 ఫారమ్) కంట్రాక్టు పనిని 616 లెవెల్ వరకూ చేయాలి 1958 జూన్ మధ్యనాటికి పూర్తి చేయాలి టెండరు షెడ్యూలు 5-4-58 నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయంలో లభిస్తుంది ప్రతిపనికి రూ 5 చెల్లించవలాలి

సం. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
మూసీ ప్రాజెక్టు డివిజన్

అద్భుతమైన 6 వ సంయుక్త వారము

జంటనగరములలో విజయభేరి మ్రోగించుచున్న ఉత్తమ కథావస్తువు.

అశోకా పిక్చర్సు వారి

భూలోకరంభ

(తెలుగు)

కా॥ అంజలి, జమినీగణేశన్, రేలంగి, రాజసులోచన, చలం, ముక్కామల, ఇ వి. సరోజ.

ప్యారడైజ్ సికింద్రాబాద్. సాగర్ హైదరాబాద్.
రామా టాకీస్- వరంగల్.
ఫమ్రియా విడుదల

Trupix]

కాపీరైటు నిబంధనల ఉల్లంఘన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ఏవైనా సంస్థలకు, సంఘాలకు గల కాపీరైటు నిబంధనలు విదేశాలలో ఉల్లంఘించడం జరిగితే అట్టి సందర్భాలను కాపీరైట్ల రిజిస్ట్రారు నేడొక ప్రకటన చేశారు

బర్నీ ఒప్పందం లేక ప్రపంచ కాపీరైట్ల మహాసభ యొక్క నిబంధనలను ఆ ఒప్పందంలో సభ్యత్వం గలదేశాలు ఉల్లంఘించి, వాటిని జాతీయ న్యాయస్థానాలకు పంపిన సందర్భాలను గురించి, యీనిబంధనలను పాటించకపోవడం అలవాటైపోయిన సందర్భాలను, యీ రెండు ఒప్పందాలలో సభ్యత్వంలేని దేశాలలో జరిగే కాపీరైటు ఉల్లంఘనల సందర్భాలు రిజిస్ట్రారు దృష్టికి తీసుకురావాలని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

భారతీయ గ్రంథాల విషయంలో కాపీరైటు నిబంధనల విదేశాలలో ఉల్లంఘించబడితే వాటి పూర్తి వివరాలను కాపీరైటు రిజిస్ట్రారుకు అందచేయాలి విదేశాలలో భారతీయ గ్రంథాల కాపీరైటు నిబంధనల ఉల్లంఘినలకు సంబంధించిన పూర్తి వివరాలను భారత ప్రభుత్వం సేకరించినా, ప్రభుత్వమే ఉల్లంఘించిన వారిపై న్యాయశాస్త్ర రీత్యాచర్యల తీసుకోదు కాపీరైటు యజమానే అట్టి చర్యను తీసుకోవాలి. అయితే అట్టి ఉల్లంఘనలను నివారించడానికి అంతర్ ప్రభుత్వ స్థాయిలో చర్య తీసుకోగల అవకాశాలను భారత ప్రభుత్వం పరిశీలిస్తుంది

రహదార్ల శాఖా మాత్యులు

శ్రీ యం నరసింగరావు 5వ తేది రాత్రి బయలుదేరి విజయవాడ, ఉండవల్లి, దుగ్గిరాల, పిట్టలవారిపాలెం, నిజాంపట్నం, భాణిపాలెం ప్రాంతాల పర్యటనకు వెళ్తారు తిరిగి ఏప్రిల్ 8వ తేది ఉదయం హైదరాబాదు వస్తారు

సెంట్రల్ రైల్వే నోటీసు

రైల్వేడాక్యుమెంట్ల అదృశ్యము

ఈ క్రింది డాక్యుమెంట్లు ఆయాస్టేషన్‌లలో కనపడకపోవటమో లేక తప్పిపోవటమో జరిగినట్లు తెలియజేయబడుచున్నవి కావున వాటిని దురుపయోగముచేయరాదని ప్రజలకు హెచ్చరిక చేయబడుచున్నది

(1) ఖాళీ ఫారిన్ టుపే పార్సిల్ వేబిల్ బుక్ నెం 9985 అన్ని ఫాయిల్స్, ఫ్రీ సర్వీస్ వేబిల్ బుక్ నెం 1658, పూర్తి పుస్తకము, డెలివరీ ఆర్డర్ బుక్ నెం 9521, పూర్తి పుస్తకము (2) బోంబే విటి లోకల్ 'పెయిడ్' పార్సిల్ వేబిల్ బుక్ నెం 1755 నుండి, పోలిహో నెం 100 యొక్క గార్డ్ ఫాయిల్, బుక్ నెం 1071 నుండి, పోలిహో నెం 99 యొక్క మొత్తం మూడు ఫోయిల్స్ (3) ఇగట్పురి ఫ్రీ సర్వీస్ వేబిల్ బుక్ నె. 7494 నుండి, పోలిహో నెం 99 యొక్క ఒక ఫోయిల్ మరియు పోలిహో నెం 100 యొక్క ఫోయిల్స్ రెండు న్నూ, లోకల్ 'పెయిడ్' పార్సిల్ వేబిల్ బుక్ నెం. 7207 నుండి, పోలిహో నెం 91 యొక్క రిసీట్ ఫోయిల్ (4) అట్ గాన్ లగ్గేజ్ టికెట్ బుక్ నెం. 860నుండి, పోలిహో నె. 100 యొక్క ఓనర్స్ ఫోయిల్ (5) కాన్సూర్ గుడ్స్ మార్షలింగ్ యార్డ్ ఫారిన్ 'టుపే' గుడ్స్‌బుక్ నెం 9210నుండి పోలిహో నెం 9210/42 యొక్క ఇన్‌వాయిస్ పోలిహో మరియు పోలిహో నెం 9210/43 యొక్క రికార్డు మరియు రిసీట్ ఫోయిల్స్

సెంట్రల్ రైల్వే- ముఖ్యప్రకటన

1-4-1958 నుంచి అమలులోనికి వచ్చిన సెంట్రల్ రైల్వే కాలూకు ప్రధాన రైళ్ళయొక్క రాకపోకలు క్రింద ఇవ్వబడినవి

గం ని		గం ని
	పంజాబ్ మెయిల్ 5 డౌన్/ 6 అప్	
15- 10	విడుచుట- బొంబాయి వి టి	చే 19- 25
19- 50	చేరుట ఢిల్లీ	వి 07- 80
	కలకత్తా మెయిల్ (వయా నాగపూర్) 1 డౌన్ 2 అప్	
19-10	వి- బొంబాయి వి. టి.	చే 12- 80
11- 10	చే నాగపూర్	వి. 19- 80
	కలకత్తా మెయిల్ (వయా అలహాబాద్) 7 డౌన్/8 అప్	
19- 50	వి బొంబాయి వి టి	చే 14- 15
20- 80	చే అలహాబాద్	వి 11- 50
	పఠాన్‌కోట్ ఎక్స్‌ప్రెస్ 197 డౌన్/198 అప్	
21- 45	వి బొంబాయి వి టి	చే 07- 00
06- 20	చే ఢిల్లీ	వి 21- 40
	కాశీ ఎక్స్‌ప్రెస్ 27 డౌన్/28 అప్	
06- 20	వి బొంబాయి వి టి	చే 20- 25
08- 10	చే అలహాబాద్	వి 17- 00
	నాగపూర్ ఎక్స్‌ప్రెస్ 29 డౌన్/30 అప్	
20- 10	వి బొంబాయి వి టి	చే 08- 10
18- 40	చే నాగపూర్	వి 18- 25
	గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ 15 డౌన్ 16 అప్	
20- 15	వి తెలవాడ	చే 04- 55
08- 25	చే. న్యూఢిల్లీ	వి 17- 00
	మద్రాస్-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ 17 డౌన్/18 అప్	
22- 50	వి తెలవాడ	చే 02- 85
15- 05	చే ఢిల్లీ	వి 11- 00
	మద్రాస్- న్యూఢిల్లీ డిలక్స్ ఎక్స్‌ప్రెస్ 21 డౌన్/22 అప్	
02- 00	వి తెలవాడ	చే 00- 55
10- 85	చే న్యూఢిల్లీ	వి 16- 00
	బిలాస్‌పూర్ భోపాల్ ఎక్స్‌ప్రెస్ 33డౌన్/34 అప్	
20- 45	వి కట్ని	చే 07- 10
06- 80	చే భోపాల్	వి 22- 00
	మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ (బై-వీక్లీ) 13 డౌన్/14 అప్	
10- 80	వి బొంబాయి వి టి.	చే 20- 00
01- 40	చే రాయచూర్	వి 04- 10
	మద్రాస్ ఎక్స్‌ప్రెస్ 11 డౌన్/12 అప్	
14- 40	వి బొంబాయి వి టి	చే 13- 05
05- 15	చే రాయచూర్	వి. 21- 55
	809 డౌన్ బొంబాయి-పూనా జనతా ఎక్స్‌ప్రెస్	
15- 30	వి బొంబాయి వి టి	
19- 20	చే పూనా	
	మద్రాస్ మెయిల్ 9 డౌన్/ 10 అప్	
22- 15	వి బొంబాయి వి టి	చే 05- 50
14- 15	చే రాయచూర్	వి. 18- 00
	బొంబాయి-పూనా ఎక్స్‌ప్రెస్ 805 డౌన్/806 అప్	
07- 15	వి బొంబాయి వి టి	చే 21- 40
11- 20	చే పూనా	వి 17- 25
	బొంబాయి-పూనా మెయిల్ 803 డౌన్/804 అప్	
17- 20	వి. బొంబాయి వి.టి	చే. 11- 50
21- 25	చే పూనా	వి 07- 85
	బొంబాయి-పూనా ఎక్స్‌ప్రెస్ 807 డౌన్/808 అప్	
08- 05	వి బొంబాయి వి టి	చే 19- 25
12- 25	చే. పూనా	వి 15-10
	సికింద్రాబాద్-ద్రోణాచలమ్ ఎక్స్‌ప్రెస్ 553 డౌన్/554 అప్	
06- 35	వి సికింద్రాబాద్	చే. 20- 30
15- 20	చే ద్రోణాచలమ్	వి 12- 05
	552 అప్ మన్మాడ్-కాచిగూడా గోదావరి వేలి ఎక్స్‌ప్రెస్	
20- 45	వి మన్మాడ్	
12- 45	చే కాచిగూడా	

పి. డబ్ల్యు డి. టెండర్లు- ఆంధ్రప్రదేశ్

హెడ్క్వార్టర్స్ సర్కిల్- హైద్రాబాదు

హైద్రాబాదు రెడ్‌హిల్స్ హెడ్క్వార్టర్స్ సర్కిల్. పి డబ్ల్యు డి. సూపరింటెండింగు ఇంజనీరుచే 2-5-1958 మధ్యాహ్నం 2 గంటల వరకు హైద్రాబాదు హనుమకొండ రోడ్డును 3/0 మైలునుంచి 17/0 మైలు వరకు చదరంచేసి దానికి నల్లటాపు వేయుటకు కే- 2 కంట్రాక్టు ఫారంలో సీలు వేయబడిన టెండర్లు తీసుకోబడుతాయి ఇతర వివరముల కొరకు హైద్రాబాదు, రెడ్‌హిల్స్ ప్రాంతం, హెడ్క్వార్టర్స్ సర్కిలు, పి డబ్ల్యు. డి సూపరింటెండింగు ఇంజనీరుకు వ్రాసుకోవలెను టెండరు డాక్యుమెంట్ల కొరకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరుతేది 25-4-1958 టెండరు డాక్యుమెంటు సెట్టు ప్రతి 1 కి వెల 15 రూ ల 80 నయాపైసలు

కంట్రాక్టు మొత్తం	.. రూ. 2,24,080
వాలాను రూపములో మాత్రమే ధరావత్తు	.. రూ. 5,600

సం, కె, రామస్వామి
సూపరింటెండింగు ఇంజనీర్, పి.డబ్ల్యుడి హెడ్క్వార్టర్స్ సర్కిల్
హైద్రాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖ

చిట్ టెండరు నోటీసు

హైద్రాబాదు-దక్కన్ హిల్ ఫోర్టు స్థలంలో యం యల్ ఎల కొరకు - హాస్టలు రకం - ఇండ్లు నిర్మించుటకు పిలువబడిన టెండర్లు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	అంగ్రిమెంట్ పద్ధతి	వాలాను రూపంలో టెండరుతోపాటు 2న్నర శాతమున జతపరచవలసిన ఇ.యం.	టెండరు పంపుటకు అర్హతగల కంట్రాక్టరు తరగతి
1	హిల్ ఫోర్టువద్ద హాస్టలు రకం ఇండ్లు - దళ - 1 28 ఇండ్లు గ్రౌండుఫ్లోరు, 28 ఇండ్లు ఫస్టు ఫ్లోరు ముందు భాగం దారి మరి వంటగది	3,28,200/-	మొత్తం కంట్రాక్టరు పని	8080/-	ఎ మరియు బి తరగతి

1. 1958 ఏప్రిల్ 24 సాయంత్రం 3-30 గం వరకు టెండర్లు స్వీకరించబడుతాయి
2 1958 ఏప్రిల్ 24 సాయంత్రం 4 గంకు టెండర్లు యీ క్రింద సంతకంచేసిన అధికారిచే తెరువబడుతాయి
3 నా ఆఫీసులోపల 1958 ఏప్రిల్ 23 తేదీవరకు షెడ్యూలు డ్రాయింగులు స్పెసిఫికేషనులతోపాటు టెండరు ఫారం అమ్మకం పన్ను కలుపుకొని రూ. 25 ల 50 నయా పైసల వెలకు విక్రయించబడును ఎట్టి సందర్భములలో కూడా యీ మొత్తం వాపసు చేయబడదు
4 మార్కెటు తేదీనుంచి పై పని ఆరు నెలలలోపల పూర్తికావలెను
5 టెండరు ఫారములు. రేట్ల షెడ్యూలు కొనుటకు ముందు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు బాకులు చేయునట్టి ఎ.బి, తరగతులకుచెందిన కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంపుటకు అర్హులు
6 పనిని మద్రాసు డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్సు ప్రకారం కొనసాగించవలెను

సం. సయ్యద్ అలీ రజా
ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యుడి స్పెషల్ డివిజను నెం. 1.
ముక్రంజాహి రోడ్డు, హైద్రాబాదు దక్కన్.